సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 24 నవంబర్ 2023 : పేజీలు 17





# అంబర్‌పేటలో కారు జోరు

- కాంగ్రెస్‌లో ఖైరతాబాద్ నేతల పెత్తనం
- స్థానిక నేతల సహాయ నిరాకరణ
- బీజేపీ అభ్యర్థి వింత ప్రచారం
- నాకు ఓటు వేయకున్నా సరే..కాంగ్రెస్‌కు వేయండని మైనార్టీలను కోరుతున్న కృష్ణ యాదవ్
- రోజు రోజుకు మారుతున్న అంబర్‌పేట రాజకీయం
- మరోసారి గులాబీ జెండా ఖాయమంటున్న స్థానిక ప్రజలు



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః అంబర్‌పేట నియోజకవర్గంలో కారు స్పీడ్ పెంచింది. నియోజకవర్గంలో త్రిముఖ పోటీ జరుగనుంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య ప్రధాన పోటీ జరుగనుంది. గులాబీ దళపతి అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.పార్టీలోని సీనియర్ నాయకులు, ఉద్యమ కారులు, కార్యకర్తలతో కలిసి నియోజవకర్గంలోని ఒక్కో డివిజన్‌లోని బస్తీలలో పర్యటిస్తూ..పట్టు బిగిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి రంగంలోకి దిగిన సింగిరెడ్డి రోహిణ్ రెడ్డి ప్రచారంలో వెనకంజలో ఉన్నారు. స్థానిక నేతలను పక్కనబెట్టి ఖైరతాబాద్ నేతల పెత్తనం

మిగతా 2లో

# బీజేపీతోనే అభివృద్ధి

**బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణిని భారీ మెజారిటీతో గెలిపించండి**
**వారాసిగూడ రోడ్ షో సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బిసిలకు రాజ్యాధికారం రావాలంటే బిజెపి అధికారంలోకి రావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి ని గెలిపించాలని కోరుతూ బౌద్ధనగర్ డివిజన్‌లో నిర్వహించిన రోడ్ షో లో ఆయన పాల్గొని మాట్లాడారు. డివిజన్లలోను ఎల్. నారాయణ నగర్ నుంచి ప్రారంభమైన రోడ్ షో భారీ ర్యాలీ వారాసిగూడా చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా

మిగతా 2లో

# రూ.5 కోట్లు పట్టివేత

- పోలీసుల తనిఖీలు... గచ్చిబౌలిలో కారులో పట్టుబడిన రూ.5 కోట్లు
- బొటానికల్ పార్క్ నుంచి చిరాగ్ పబ్లిక్ స్కూల్ వైపు వెళ్తున్న కారులో తనిఖీలు
- పట్టుబడిన రూ.5 కోట్లు ఓ వ్యాపారవేత్తదిగా గుర్తించిన పోలీసులు
- ఐటీ అధికారులకు అప్పగింత



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో గచ్చిబౌలి పీఎస్ పరిధిలోని పోలీసులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. శ్రీరామ్ నగర్ కాలనీలో తనఖీలు చేసి రెండు కార్లలో తరలిస్తున్న రూ. 5 కోట్లను మాదాపూర్ ఎస్ఓటీ, పోలీసులు పట్టుకున్నారు. నగదుకు సంబంధించి ఎటువంటి లెక్కలు చూపకపోవడంతో వాటిని ఐటీశాఖకు అప్పగించారు. ఈ కేసులో మొత్తం ఎనిమిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.హవాల డబ్బు ఓ వ్యాపార వేత్తగా పోలీసులు చెబుతుండగా.. పట్టుబడ్డ ఎనిమిది మంది పెద్దపల్లి జిల్లాకు చెందిన వారు కావడం గమనార్హం.

## బిఆర్ఎస్ పార్టీని నమ్మి
# మోసపోవద్దు

**బోయిన్‌పల్లి ఎన్నికల ప్రచారంలో జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, టిఆర్ఎస్ పార్టీని నమ్మి మరో సారి మోసవద్దని మోసపోయి గోసపడద్దని కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి జనసేన బలపరిచిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని ఓల్డ్ బోయిన్ పల్లి మేడ్చల్ జిల్లా (అర్బన్ ) బిజెపి ఆఫీస్ దగ్గర నుండి బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాదయాత్రను ప్రారంభించారు. బోయిన్ పల్లి డివిజన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి, జనసేన పార్టీ

మిగతా 2లో

# అభివృద్ధే లక్ష్యం

- గిరిజనులకు భూములిచ్చే పార్టీ - రిజర్వేషన్ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్‌ను గెలిపించుకుందాం
- అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి
- గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గిరిజనులకు భూములిచ్చే పార్టీ, రిజర్వేషన్ ఇచ్చిన పార్టీ, తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని చూసి ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం ఈ సమాజానికి ఎంతో అవసరమని అందుకోసం రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎల్బీనగర్

మిగతా 2లో

# బీజేపీతోనే అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి :** కిషన్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు ప్రాతినిధ్యత ఇచ్చిన మొదటి పార్టీ బీజేపీ అని, ప్రధాని మోడీ వైద్య సహాయం కోసం రూ.5 లక్షలను ఈ రాష్ట్రానికి రాకుండా కేసీఆర్ అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక పొదుపు సంఘాలకు వడ్డీ లేకుండా రూ.20 లక్షలు ఋణ సదుపాయాన్ని కల్పిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు ఈ రాష్ట్రంలో ఒక్క బీసీ సీఎం కాలేదు అని బీజేపీ గెలిస్తే తొలి బీసీ సీఎం తెలంగాణలో అవుతారని పేర్కొన్నారు. బీసీలకు రాజ్యాధికారం రావాలంటే బీజేపీ రావాలి అని, బీసీ ప్రధానిగా మోడీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నాడు అని తెలిపారు. బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంఆర్‌పిఎస్ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న ఉద్యమాన్ని గుర్తించామని, ఎస్సీ వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉంది అని, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రవి ప్రసాద్ గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, మేకల కీర్తి హర్ష కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌లో గులాబీ హవా

### 150 వ డివిజన్‌లో బీఆర్ఎస్ దూకుడు

### కుమ్మరిగూడలో లాస్యనందిత ప్రచారం

### లాస్యనందితకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన జనం



సికింద్రాబాద్, మేజర్‌న్యూస్ : ప్రజలందరూ తనను భారీ మెజార్టీతో ఆశీర్వదిస్తే.. కంటోన్మెంట్ ను రాష్ట్రంలోనే అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత తెలిపారు. ఇతర పార్టీల విష్రపచారాలను నమ్మవద్దని, ప్రజలకు అవసరమైన అన్ని పనులు చేసే పార్టీ ఒక్క బీఆర్ఎస్సేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అంటే మాటల పార్టీ కాదని.. చేతల పార్టీ అని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధే అందుకు నిదర్శనమన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ అగ్రగామిగా దూసుకుపోతుంటే, యావత్ దేశమే ఆశ్చర్యపోతుందన్నారు. ఈ మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని 150వ డివిజన్ లో లాస్యనందిత ప్రచారం చేశారు. కుమ్మరిగూడ వెల్ఫేర్, రెసిడెన్షియల్ అసోసియేన్ సభ్యులతో సమావేశమై, ఓట్లను అభ్యర్థించారు. పెండింగ్ పనులను నెరవేరుస్తానని లాస్యనందిత హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కుమ్మరిగూడవాసుల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు మద్దతు వెల్లువెత్తింది. జనమంతా గులాబీపార్టీకి జైకొట్టారు. కేసీఆర్ కే మద్దతుగా ఉంటామని స్పష్టం చేశారు. లాస్యనందితను గెలిపించుకోవడం తమ అందరి బాధ్యత అని వెల్లడించారు. ఈ ప్రచారంలో సీనియర్ నాయకులు నర్సింహ్మా ముదిరాజ్, కుమ్మరిగూడ వెల్ఫేర్, రెసిడెన్షియల్ అసోసియేషన్ ప్రతినిధులు ఉమా ప్రసన్న, శివకుమార్, నాగభూషణం, శ్రీనివాస, అర్విందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేపి వివేకానంద్ సంపూర్ణ మద్దతు తెలిపిన నిజాంపేట్ పాస్టర్‌లు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ క్రైస్తవ పాస్టర్లు గురువారం ఎమ్మెల్యే కే.పి వివేకానందకే తమ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అభివృాఎద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అలాగే తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, రానున్న ఎన్నికలలో తమ నుండి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూన్నమన్నారు. కలిసికట్టుగా పనిచేసి ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని, అభివృా ఎద్ధిని కొనసాగించుకుంటామని నిజాంపేట్ పాస్టర్ లు అందరు ఏకగ్రీవ తీర్మానం చేసారు.

# అంబర్‌పేటలో కారు జోరు

**మొదటి పేజీ తరువాయి :**ఎక్కువయ్యిందనే ప్రచారం జరుగుతోంది. ఇతర పార్టీల నుంచి నేతలను డంప్ చేస్తున్నా..స్థానిక నేతల సహకరం లభించడం లేదనే ప్రచారం జరుగుతోంది. ఇక భారతీ జనతా పార్టీలో కూడా ఆ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్ ప్రచారంలో ఎక్కువగా పాత బస్తీకి చెందిన నేతలే పాల్గొంటున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కృష్ణ యాదవ్ సరిక్రొత్త ప్రచారానికి తెర లేపారు. నియోజకవర్గంలో మైనార్టీ సామాజిక వర్గం ఓట్లు చాలా కీలకం. ముస్లిం, మైనార్టీ బస్తీల్లో కృష్ణ యాదవ్ మీరు ఎలాగూ బీజేపీకి ఓట్లు వేయరని..కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి, బీఆర్ఎస్‌ను ఓడించాలని ప్రచారం చేస్తున్నట్లు తెలిసింది. బీజేపీ గెలవకున్నా..బీఆర్ఎస్ మాత్రం గెలువద్దని ప్రచారం చేస్తున్నట్లు తెలిసింది. కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి సొంత నియోజక వరమైన అంబర్పేటలో పట్టు నిలుపుకోవడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది. కిషన్ రెడ్డి అంబర్ పేట నుంచి పోటీ చేస్తారని తొలుత ప్ర చారం జరిగినప్పటికీ ఆయన పోటీ నుంచి తప్పు కున్నారు. ఇటీవల బీజేపీలో చేరిన మాజీ మంత్రి కృష్ణాయాదనకు పార్టీ అంబర్ పేట టికెట్ కేటా యించింది. దీంతో అధిష్టానం నిర్ణయానికి కిషన్‌రెడ్డి వ్యవహారశైలి తోడవటంతో పార్టీ నేతలతో పాటు ఓటర్లు సైతం పార్టీకి దూరమయ్యారని స్పష్టమవుతోంది. అంబర్‌పేట టికెట్ ఆశించి భంగపడ్డ బాగ్ అంబర్ పేట మాజీ కార్పొరేటర్ బి.పద్మ, వెంకట్ రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ వనం రమేష్, వనం మాలతి, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం ప్రెసిడెంట్ సెంట్రల్ జిల్లా సెక్రెటరీ కత్తుల సుదర్శన్ తదితర నేతలు పార్టీని వీడి బీఆర్ఎసీతీర్థం వుచ్చుకున్నారు. వీరి దారిలోనే నియోజకవర్గం లోని పలు డివిజన్ల నుంచి పటిష్టమైన నాయ కులు, కార్యకర్తలు పార్టీని వీడి బీఆర్ఎస్ లో చే రడంతో బీజేపీకి కోలుకోలేని ఎదురుదెబ్బపడిం ది. గత ఎన్నికల్లో వచ్చినన్ని ఓట్లు కూడా వ స్తాయో రావోనన్న చర్చ విస్తృతంగా జరుగుతోంది. రాజకీయాలకు కొన్నేళ్లుగా దూరంగా ఉన్న ఆయన ప్రస్తుత ఎన్నికల్లో ప్రజలు ఎలా ఆదరిస్తారో వేచి చూడాలి. మరోవైపు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే తనను గట్టెక్కిస్తాయనే ధీమాలో కాలేరు వెంకటేశ్ ఉన్నారు.ప్రభుత్వ వైద్యాన్ని ఆధునీకరించి మెరుగైన వైద్యం అందించడం, కేసీఆర్ కిట్, గురుకులాల ఏర్పాటు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబాదర్, ఆసరా పెన్షన్లు, దళిత బంధు, డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణి, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు, రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు ప్రజలకు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన ఘంటా పథంగా చెబుతున్నారు. కేంద్రమంత్రి, ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిపై తాను పోటీ చేసి గెలిచిన విషయం తెలిసిందేనని, ప్రస్తుత బీజేపీ అభ్యర్థి మాజీ మంత్రి కృష్ణాయాదవ్ తనకు ఏమాత్రం పోటీ కాదని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న రోహిణ్ రెడ్డికి ఆ పార్టీ స్థానిక నేతలు సహాయ నిరాకరణ చేస్తున్నట్లు సమాచారం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పెద్దపీట వేయడం పై అలకబూనుతున్నారు. అలాగే ఖైరతాబాద్ నుంచి ఆ పార్టీ నేతలు వచ్చి అంబర్‌పేటలో పెత్తనం ఛలాయించడం పట్ల స్థానిక నేతలు గుర్రుగా ఉన్నారు. నియోజకవర్గంలో కారు స్పీడు పెంచింది. దీంతో బీజేపీ, కాంగ్రెస్ నేతల్లో ఆందోళన నెలకొంది.

# బస్తీ ప్రజల ఆత్మబంధువైన దానం నాగేందర్‌ను గెలిపించండి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : బస్తీ ప్రజల ఆత్మబంధువుగా పేరుపొందిన దానం నాగేందర్ ను మరోమారు గెలిపించాలని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ ద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు హిమాయత్ నగర్ డివిజన్లోని రాజ్ మహల్ లో బస్తీలో కార్యకర్తలతో కలిసి గురువారం గడపగడపకు పర్యటించారు .ఈ సందర్భంగా మహిళలతో ముచ్చటిస్తూ పార్టీ కరపత్రాలను అందజేశారు. డివిజన్లో త్రాగునీరు, రోడ్లు ,డ్రైనేజీలు ,కమ్యూనిటీ హాళ్లు ,వ్యాయామశాలలు బస్తీ దవాఖానాలు ,వీధిలైట్లను ఏర్పాటుచేసి డివిజన్ కు అండగా నిలిచాడని గుర్తు చేశారు .డివిజన్ నుండి ఖైరతాబాద్ అభ్యర్థి నాగేందర్ కు అత్యధిక మెజారిటీ ఇస్తే నగరములోనే హిమాయత్ నగర్ ను ఘనపాటిగా నిలువుతాడని తెలిపారు. కారు గుర్తుకి ఓటేసి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు అండగా నిలవాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు .షాది ముబారకులు ,కళ్యాణ లక్ష్మిలు ,దళిత బంధు, బీసీ బందు వంటి పథకాలు పేదల కుటుంబాలలో వెలుగులు నింపిన విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు ,శ్రేయోభిలాషులు ,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని నమ్మి మోసపోవద్దు

**మొదటి పేజీ తరువాయి :**ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ భారీ జన సందోహం మధ్య, కార్యకర్తల నినాదాలు నడుమ ప్రచారం కొనసాగింది. ఓల్డ్ బోయిన్ పల్లి, అంజయ్య నగర్, హస్మత్ పేట్ విలేజ్, హరిజన బస్తీ ఎన్నికల ప్రచారం కొనసాగించారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పరిపాలన కొనసాగుతుందని అన్నారు. రాజకీయాల్లోకి సామాన్యులు రాకుండా అడ్డుపడటం, భయపెట్టడ మంచి పద్ధతి కాదని అన్నారు. ఇలాంటి ధోరణి మారానంతవరకు ప్రజలలో ఉద్యమాలు వుట్టుకొస్తాయని చెప్పారు. ఇలాంటి అహంకారవు పరిపాలన సాగిస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ నెల 30వ తేదీ జరగబోయే ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తు మీద మీ అమూల్యమైన ఓటును వేసి నన్ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, ఎ.సూర్య రావు, శ్రీకర్ రావు, పప్పు పటేల్, సంతోష్ గౌడ్, లక్ష్మి యాదవ్, నిశంకర్రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ నాయకులు,మహిళా నాయకులు, జనసేన నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యం



**మొదటి పేజీ తరువాయి :**నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కి గౌడ్ తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ ల పథకం ప్రవేశెట్టిందని వాటి ద్వారా తెలంగాణలోని పేదలు కష్టాల బారి నుండి బయట పడతారన్నారు. వనస్థలిపురంలో జాగో బంజారా మారో నంగారా అంటూ ఎల్బీనగర్ ఎస్సీ సెల్ చైర్మన్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో మధు యాష్కిగౌడ్ మాట్లాడుతూ పేదల కష్ట సుఖాల్లో పాలు పంచుకునే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. పోరాడి సాదించుకున్న రాష్ట్రాన్ని ప్రజాస్వామ్య తెలంగాణగా తీర్చి దిద్దడానికి ప్రజలు సిద్దం కావాలని అందుకోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసిసి ఆదివాసి వైస్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ మంచోడు కావాలంటే మదుయాష్కిగికి ఓటేయాలని, మన భూములు కబ్జాచేసిన ఎమ్మెల్యేను తరిమివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ప్రచార కమిటి కన్వీనర్ వజీర్ ప్రకాష్‌గౌడ్, ధన్‌రాజ్‌గౌడ్, వెంకట్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా మన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి విస్తృాఎతంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలువు కొరకు ప్రతిరోజు పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సమస్యలన్నిటి పరిష్కారం చూపుతామని హామీలు ఇస్తూ ప్రజల మద్దతుతో పాదయాత్రలు ముందుకు సాగుతున్నారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రగతి నగర్ లో యూత్ కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ ఏర్పాటు చేయగా, ఆ బైక్ ర్యాలీలో శ్రీనివాస్ రెడ్డి నాయకులతో కలసి భారీ సంఖ్యలో యువకులు పాలుపంచుకున్నారు. ఎటు చూసినా కాంగ్రెస్ యువ కులే కనిపిస్తున్నారు. నేటి యువత కాంగ్రెస్ పార్టీకి ఇస్తున్న మద్దతు చూస్తుంటే అసెంబ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని అర్థమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రగతి నగర్ మొత్తం బైక్ ర్యాలీ విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో జూలకంటి లక్ష్మారెడ్డి, అబ్బారి సాయి, బబ్బారి ప్రసాద్, నాగరాజు దురిసెల, మహేష్ సంది రెడ్డి, మురళీకృాఎష్ణ మొక్కపాటి మహేష్ వులివర్తి, రాజేంద్ర రామారావు ఎం. కిరణ్, టిడిపి అభిమానులు, కార్యకర్తలు, కెఎస్ఆర్ సైన్యం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ ఎంఐఎం బీటీమ్‌లు

● కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన ● సైదాబాద్ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అక్బర్ పాదయాత్ర



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఓట్లను చీల్చి ఎంఐఎంకు లాభం చేకూర్చేందుకే పోటీ చేస్తున్నాయని మలక్పేట్ ప్రజలు గుర్తించారని, కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. గురువారం సైదాబాద్ డివిజన్లోని దర్గా, శంకేశ్వర్బజార్, సాయిరామ్ కాలనీ, ఎస్బీహెచ్ ఏ, బీ, పద్మావతి కళ్యాణ మండపం, జీఏ1, 2 కాలనీలు, పిల్లిగుడెసలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలని రాష్ట్రమంతా కోరుకుంటుందని, మలక్పేట్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ సైదాబాద్ డివిజన్లో ఉన్న పార్కులు, కమ్యూనిటీ హాల్స్ అన్ని కాంగ్రెస్ హయంలో వచ్చినవేనని, 15 ఎళ్లలో ఎంఐఎం ఎమ్మెల్యే ఒక్క పార్కును, కమ్యూనిటీ హాల్ను, విద్యా సంస్థను ఏర్పాటు చేయలేదన్నారు. ఎంఐఎం పార్టీకి ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప అభివృాఎద్ధి, ప్రజల కష్టాలు అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అందరిదని, ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. మలక్పేట్లో కాలనీలు, బస్తీలలోని ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే, ప్రజలు గెలిచినట్లని ప్రతి ఒక్కరు గుర్తించారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్లు నామ మాత్రపు పోటీలో ఉన్నాయని ప్రజలు గుర్తించారని, ఈ సారి ఎంఐఎం పార్టీ ఇంటికి పోతుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని సర్వేలు చెబుతుండడంతో ఎంఐఎం పార్టీకి నిద్ర పట్టడం లేదన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణకు నేను ధన్యుడవుతున్నారని అక్బర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ అధ్యక్షుడు చక్రపాణి, నాయకులు గంట కృాఎష్ణ, మదన్బాబు తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి ఆధ్వర్యంలో కార్తీక మాసోత్సవాలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానము హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యములో నిర్వహించ బడుతున్న కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా మనగుడీ మంగళ కౌశిక ద్వాదశి సాముహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలకు సంబందించి బ్యానర్ ను చతుర్వేధుల సత్యనారాయణ సహాయ కార్యనిర్వాహణ అధికారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి, ప్రోగ్రాం అసిస్టెంట్ గూడూరు హరినాథ్, హిందూ ధర్మప్రచార మండలి సభ్యులు టి సురేందర్ మంగళ కౌశిక వ్రతాల నిర్వాకులు సుధా కిరణ్ కుమార్ స్వామి చిన్నతూండ్ల, నీలం జయసూర్య నీలాద్రినగర్ గోపాలదాసు విష్ణు స్వామి దిల్వార్ఖాన్ పల్లి, పి నారాయణ స్వామి కార్వాన్, కనకయ్య టిటిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చతుర్వేదుల మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పురస్కరించుకుని 21.11.2023 నుండి 27.11.2023 వరకు కార్తీక మాస విశిష్టత ప్రవచనములు దీపోత్సవము హైదరాబాదు జిల్లా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చిక్కడపల్లి నందు, రంగారెడ్డి జిల్లా శ్రీ లక్ష్మి గణపతి దుర్గ భవాని సమేత మల్లికార్జున స్వామి దేవాలయం గణేష్నగర్ నాగోల్ నందు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆదర్శనగర్ ఐడిపిఎల్ నందు, వికారాబాద్ జిల్లా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం తాండూరు నందు ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృాపకి పాత్రులు కావలసిందిగా కోరారు.

# ఆర్టీసీ కార్మికుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే-రాజిరెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : సమాజంలో నిత్యం కష్టాలను ఎదుర్కొంటూ ప్రతి ఒక్కరిని సురక్షితంగా గమ్యాల చేర్చేవారు డ్రైవర్లని, అటువంటి వారిని ప్రభుత్వాలు పట్టించుకోకుండా వారిపై కఠిన వైఖరిని అవలంబించడం దౌర్భాగ్యమన్నారు. హస్తినాపూరామ్ కేకే గార్డెన్ లో కె. రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆర్టీసీ కార్మికుల నాయకులు రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా ఆయనను పార్టీ కండువాను కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించిన ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్ కి గౌడ్ .కార్యక్రమంలో మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ తమ జీవితాన్ని అంకితం చేస్తూ , ప్రజలను విద్యార్థులను గమ్యం చేర్చేవారు ఆర్టీసి కార్మికులు అని అన్నారు. కష్టపడి చమటోర్చి ఆర్టీసీ ఆస్తులను పెంచి, కాపాదుకుంది మీరు అన్నారు.రోజుకి 8 గంటలు పనిచేస్తే కుటుంబం జీవిత భాగస్వామి ఆలన పాలన చూస్కుంటది అంటే వారు మీ శ్రమలో భాగమే అన్నారు. ఆర్టీసీ కార్మికుల సహాయ నిరాకరణ ఉద్యమం , కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మీద ప్రభావం చూపెట్టింది. రాష్ట్ర అవతరణలో మీది కీలక పాత్ర అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీ కార్మికులకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి వారిని ఆదుకునే బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ , తెల్ల రేషన్ కార్డులు ఇప్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి, శాలిని నాగమణి, శైలజ రెడ్డి, వెంకటేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన ఎరుకల ప్రజా సేవా సంఘం

## నవీన్ యాదవ్ నాయకత్వంలో అజహరుద్దీన్‌ని గెలిపించడానికి కృషి చేస్తాం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఎరుకల ప్రజా సేవా సంఘం నవీన్ యాదవ్ నాయకత్వం లో అజహరుద్దీన్ కి గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా గురువారం యూసుఫ్ గూడా చెక్ పోస్ట్ వద్ద జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ ఆఫీస్ లో వెంగళరావు నగర్ ఎరుకల ప్రజా సేవా సంఘం సభ్యులు నవీన్ యాదవ్ నేతృాఎత్వంలో కలిసి తమ మద్దతు ప్రకటించారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ గెలుపు కి కృాఎషి చేస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి తమకు ఎలాంటి ప్రయోజనాలు కాంగ్రెస్లో చేరాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక పేదప్రజలందరికి ప్రయోజనం కలుగుతుందని, సంఘానికి ప్రాధాన్యత కల్పిస్తా అని నవీన్ యాదవ్ పేర్కొన్నారు. తనను నమ్మి కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వడం ఆనందంగా ఉందని నవీన్ యాదవ్ పేర్కొన్నారు.

# ఆశీర్వదించి గెలిపిస్తే.. ప్రజాసేవకుడిగా పని చేస్తా

● మాయ మాటల తప్ప కేసీఆర్ తెలంగాణకు చేసిందేమీ లేదు ● అసమర్థ నాయకులను ఇంటికి పంపాలి సమర్థులకే పట్టం కట్టాలి

● కాంగ్రెస్ ను గెలిపిద్దాం- అభివృద్ధిని సాధిద్దాం ● ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఐదు సంవత్సరాలు పాటు నియోజకవర్గ అభివృాఎద్ధికి కృాఎషి చేస్తానని.. ప్రజలకు ఒక సేవకుడిగా పని చేస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రజా సమస్యలపై పోరాటమే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ సతీమణి లకుమాదేవి సతి సమేతంగా అయ్యప్ప స్వామీ గుడిలో పూజలు చేసి నియోజకవర్గ అభివృాఎద్ధి మా లక్ష్యంగా ఇంటింటికి ప్రచారం చేశారు. కూకట్ పల్లి డివిజన్ లో చేపట్టిన యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. ఇంటింటి ప్రచారంలో ప్రజలు ఘన స్వాగతం పలికి, మహిళలు మంగళ హారతులతో దీవించారు. యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ నేతకు మద్దతుగా తరలివచ్చారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతుంటే ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయని బీఆర్ఎస్ పాలన అవసర మా అని అన్నారు. దళితుడిని ముఖ్యమ ంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి హామీలు ఇచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. అదేవి ధంగా స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని, కాంగ్రెస్ పార్టీని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని పట్టుదలగా ఉన్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన వస్తేనే అభివృాఎద్ధి జరుగుతుందని వ్యాఖ్యానించారు. నిజమైన అభివృద్ధి కావాలంటే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మెజారిటీతో గెలిపించి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. పార్టీని గెలిపించి ప్రజలకు మేలు చేసే బాధ్యత నేను తీసుకు ంటాను అని కార్యకర్తలకు పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డి నేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వరావు, నాగరాజు, మహిళా నాయకులు రమాదేవి, సరోజిని, కవిత రమేష్, మధు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైన్ బజార్‌లో పర్యటించిన బిజెపి అభ్యర్థి రవీందర్ బాబు యాదవ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: యకుత్ పుర బిజెపి అభ్యర్థి రైన్ బజార్ డివిజన్లోని పలు బస్తే లో కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రైన్ బజార్లో పర్యటిస్తూ స్థానికుల గున్న సమస్యలు అక్కడ ఉన్న అభివృా ఎద్ధి పనులు అడిగి తెలుసుకున్నారు.గత 20 ఏళ్లగా ఎంఐఎం ఇలాంటి సంక్షేమ పథకాలు కానీ నియోజకవర్గంలో ఎలాంటి అభివృాఎద్ధి కానీ ఎంఐఎం చేయలేదనిఆరోపించారు.రాబోయే రోజుల్లో కచ్చితంగా యకుత్ పుర గడ్డపై బిజెపి జెండా ఎగరబోతున్నాను ధీమా వ్యక్తం చేశారు...

# హెచ్ఐసీసీలో ఊపిరితిత్తుల వ్యాధులపై వార్షిక జాతీయ సదస్సు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఊపిరితిత్తుల వ్యాధులపై హైదరాబాదులోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ ఐ సి సి)లో ఈనెల 30 నుంచి డిసెంబర్ 3 వరకు అత్యంత ప్రతిష్టాత్మకమైన వార్షిక జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని ఉస్మానియా మెడికల్ కాలేజీ పల్మనాలజీ హెచ్. ఓ .డి .డాక్టర్ ఎం .నరేందర్ తెలిపారు .ఈ మేరకు సదస్సుకు సంబంధించిన పోస్టర్ ను గురువారం ఎర్రగడ్డలోని చెస్ట్ హాస్పిటల్ లో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ... ఇండియన్ చెస్ట్ సొసైటీ (ఐపీఎస్), నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఛాతి వైద్యుల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన ఈ ఈ రజితోత్సవ సదస్సును తెలంగాణలో నిర్వహించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు .ఈ సదస్సు నిర్వహణ బాధ్యతను తమకు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు .శాస్త్రీయ పరిశోధన సహకారం మరియు ఆరోగ్య సంరక్షణ నిపుణుల మధ్య జ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా కీలక సమస్యలను పరిష్కరించడం మరియు శ్వాసకోశ వైద్యంలో పురోగతిని ప్రోత్సహించడం ఈ సదస్సు ముఖ్య లక్ష్యం అని తెలిపారు .ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాదాపు 2500 మంది ప్రతినిధులు ఈ ఈవెంట్లో పాల్గొంటున్నారని వెల్లడించారు .ఈ కార్యక్రమంలో ఉస్మానియా వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి శ్రీనివాస్ ,కన్సల్టెంట్ పల్మానాలజిస్ట్ డాక్టర్ ఎం రాజీవ్, డాక్టర్ కీర్తి ,కీర్తి ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఆర్ విజయ్ కుమార్, కార్యదర్శి సుధాకర్ కంది ,కోశాధికారి డాక్టర్ ఎం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును ఆశీర్వదించండి

## కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని కార్పెంటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు గురువారం ఎన్ ఆర్ ఎస్ ఏ, భగత్ సింగ్ నగర్ ఫేస్ 2, సిబిసిఐడి డైమండ్ ఎస్టేట్, మెడోల్యాండ్స్ వసంత్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావునీ గెలిపించాలని ప్రతి ఇంటికీ తిరుగుతూ జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ మహానగరం వచ్చి ఎంతో ప్రశాంతమైన జీవనం గడువుతున్నారన్నారు. ప్రజలకు నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉండి నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ, తమ వ్యాపారాలు ఉద్యోగాలు వంటి వృత్తుల్లో ఉన్న వారందరికీ శాంతిభద్రతలు కల్పిస్తున్నారు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి తిరిగి మళ్లీ పట్టం కట్టాలని ప్రజలను కోరారు. కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృ



ష్ణారావు వేల కోట్ల రూపాయలతో డివిజన్ అభివృద్ధి చేశారని అన్నారు. ప్రతినిత్యం ప్రజలతో మమేకమవుతూ సమస్య ఎక్కడ ఉన్నా నేను ఉన్నానంటూ మన ముందు ఉండే నాయకుడు మాధవరం కృష్ణారావు ని తిరిగి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యేగా అరెకపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపిద్దాం



## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మరోసారి అరెకపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో నీ వివేకానంద నగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రభుత్వ విప్ అరేకపూడి గాంధీ సతీమణి అరికపూడి శ్యామల దేవి, తనయుడు పృథ్వీ గాంధీ, కూతురు ప్రణిత గాంధీ, డాక్టర్ భార్గవి తో కలిసి రోజాదేవి రంగారావు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కరపత్రం అందజేసి కారు గుర్తుపై ఓటు వేసి గాంధీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి గారు, గొట్టిముక్కుల పెద్ద భాస్కర్ రావు, నాయినేని చంద్రకాంత్ రావు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

## మాధవరం కృష్ణారావు మద్దతు తెలిపిన మెడికల్ షాప్ యజమానులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సంక్షేమంలో ముందుకు పోవాలంటే.. మరోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని.. ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ కు ఓటు వేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు కోరారు. కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుని క్యాంప్ కార్యాలయంలో కలిసిన మెడికల్ షాపుల యజమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ పూర్తి మద్దతు మాధవరం కృష్ణారావుకు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరికలు..** కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్పల్లిలో



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగల అశోక్ తో పాటు పలువురు మైనార్టీలు 50 మంది కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# 171 కిలోమీటర్లు రేంజ్ ఎలక్ట్రిక్ మోటార్సైకిల్ ఎకోడ్రిఫ్ట్ 350ని ప్యూర్ ఈవీ విడుదల చేసింది



హైదరాబాద్, నవంబర్ , 2023: ప్యూర్ ఈవీ తమ కొత్త ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ వేరియంట్ ఎకోడ్రిఫ్ట్350ని లాంచ్ చేసింది. దీని రేంజ్ 171 కిలోమీటర్లు. ఎకోడ్రైఫ్ట్ 350 కమ్యూటర్ సెగ్మెంట్లో అత్యంత సుదూర-శ్రేణి ఇ-మోటార్సైకిల్గా నిలిచింది. ఇది భారతీయ రోడ్ల కోసం రైడర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన లక్షణాలు కలిగి ఉంది. ఒకే ఛార్జ్తో 171 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. ప్రతి రోజు ఎక్కువగా ప్రయాణించే వినియోగదారులకు ఇది ఎంతగానో ఉపయోగపడనుంది. రూ. 7,000 కంటే ఎక్కువ మొత్తంలో నెలవారీ పొదుపు కోసం చూస్తున్న వినియోగదారులకు ఎకోడ్రిఫ్ట్ 350 సరిపోతుంది. ఈ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ 3.5 కేడబ్ల్యుహెచ్ లి-అయాన్ ( -) బ్యాటరీ, 3 కేడబ్ల్యు పవర్ ట్రెయిన్తో 6 ఎంసీయూలతో అనుసంధానం కలిగి ఉంది. ఇది స్మార్ట్ ఫోన్ కంటే ఎక్కువ ప్రాసెసింగ్ శక్తిని అందిస్తుంది. 40 ఎన్ఎం టార్క్తో 75 గరిష్ట వేగాన్ని అందుకుంటుంది. మూడు విభిన్న మోడ్లలో కలదు. ఎకోడ్రిఫ్ట్ 350 రైడర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించిన ఫీచర్లతో ప్రత్యేకంగా నిలుస్తుంది. రివర్స్ మోడ్, కోస్టింగ్ రీజెన్, హిల్ స్టార్ట్ అసిస్ట్ నుంచి డౌన్ హిల్ అసిస్ట్, పార్కింగ్ అసిస్ట్ వరకు, ఇది సగటు2డబ్ల్యు ఐసీఈ వెహికల్ నుంచి వేరు చేయడానికి సహాయపడుతుంది. వెహికల్ స్మార్ట్ ఏఐ, స్టేట్ ఆఫ్ ఛార్జ్ (ఎస్ఓసీ), స్టేట్ ఆఫ్ హెల్త్ (ఎస్ఓహెచ్) బ్యాటరీ లైఫ్ ను నిర్ధారించడంలో ప్రధాన దశను తీసుకుంటుంది.ఎకోడ్రిఫ్ట్ 350 కేవలం ఏ ఇతర ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ లా కాదు. 110 సీసీ సెగ్మెంట్లో హీరో స్ప్లెండర్,హోండా షైన్, బజాజ్ ప్లాటినా తదితర మోటార్ సైకిళ్లకు ప్రత్యక్ష పోటీగా ఉంది. ఈ మోటార్ సైకిల్ మార్కెట్ను పునర్నిర్మించే దిశగా ఇది ఒక వ్యూహాత్మక అడుగు.ఎకోడ్రిఫ్ట్ 350 రూ. 1,29,999 ధరతో మార్కెట్లోకి వస్తుంది. నెలకు రూ. నాలుగు వేల నుంచి సులభమైన ఈఎంఐ కలదు. డబ్బు మరియు పర్యావరణ అనుకూలతను కోరుకునే వారికి ఇది ఒక ఎంపిక అవుతుంది. ఎకోడ్రిఫ్ట్ 350 100కి పైగా ఉన్న ప్యూర్ డీలర్షిప్లలో అందుబాటులో ఉంది. హీరో ఫిన్కార్ప్,ఎల్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఐసీఐసీఐ భాగస్వామ్యం ద్వారా అత్యంత పోటీ ధరలతో ఆకర్షణీయమైన ఫైనాన్సింగ్ సౌకర్యం ఉంది.ఈ సందర్భంగా ప్యూర్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రోహిత్ వదేరా మాట్లాడుతూ ప్యూర్ ఈవీ భారతదేశంలోని ప్రజలకు వాస్తవిక, స్థిరమైన మొబిలిటీ సొల్యూషన్స్ అందించడానికి కట్టుబడి ఉందన్నారు. మా విశ్వసనీయ వినియోగదారులకు విలువైన ఉత్పత్తులను అందించడంలో మా అంకితభావానికి నిదర్శనమన్నారు. 110 సీసీ సెగ్మెంట్లో విశ్వసనీయ, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో భారతదేశం ప్రయాణించే మార్గాన్ని ఇది పునర్నిర్వచించగలదని పేర్కొన్నారు .ఎలక్ట్రిక్ వెహికల్ ల్యాండ్స్కేప్లో సానుకూల ప్రభావం కోసం ఎదురు చూస్తున్నామన్నారు. లాంగ్ రేంజ్ వెహికల్స్ ను కొత్త యుగం ఫీచర్లతో తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.సంప్రదాయ ఉత్పత్తి లాంచ్ల మాదిరిగా కాకుండా ప్యూర్ ఇప్పటికే ప్రధాన అవుట్లెట్ల్లో ఎకోడ్రిఫ్ట్ 350ని అందుబాటులో ఉంచామన్నారు. భారతదేశం అంతటా ఉన్న అవుట్లెట్లలో టెస్ట్ డ్రైవ్ చేసి బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.



ముషీరాబాద్, మేజర్ న్యూస్ : రవీంద్ర భారతి లో సింగిడి సాంస్కృతిక సంస్థ, తెలంగాణా భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన సింగిడి వేదిక కార్యక్రమాన్ని భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ గారు జ్యోతి ప్రకాశనంతో ప్రారంభించారు, స్నేహాంజలి బృందం విశాఖపట్నం నృత్యకదంబంఇందిరా శిష్యుల ద్వార స్వాగత నృత్యంతో 5వ సింగిడి యువ విశిష్ట పురస్కారాలను సుచిర్ ఇండియా లయన్ డా. కిరణ్ ముఖ్యఅతిథిగా, డా. బాలచారి, కార్యదర్శి, తెలంగాణ సాహిత్య ఆకాడేమి,గౌరవ అతిథులు శ్రీ అనుముల శ్రీకర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, మినిస్ట్రీ అఫ్ కార్పొరేట్ అఫైర్స్, భారత ప్రభుత్వం, శ్రీ కిషోర్ యాదవ్ -ఇటలీ, లక్ష్మణ్ రెడ్డి - దక్షిణ ఆఫ్రికా మరియు శ్రీ నారాయణ జూనియర్ కాలేజ్, వ్యవస్థాపకులు మధుకర్ గార్లు విచ్చేసి యువ మరియు విశిష్ట పురస్కారలను అందించారు.హాంగ్ కాంగ్ లో స్థిరపడ్డ సంజయ్ వడపల్లి చేసిన ఆంధ్రనాట్యం, దక్షిణ ఆఫ్రికాకు చెందిన తెలుగు అమ్మాయి యవని నాయుడు ఆలపించిన గీతాలు అలాగే అస్సాం కు చెందిన కాకోలి మహంత బృందంచే అస్సాం జానపద నృత్యాలు అలరించాయి. గౌరీశంకర్ అధ్యక్షులు గా వ్యవహరించారు

## రామంతాపూర్ డివిజన్‌లో ఎంపీఆర్ ప్రచారం



ఉప్పల్ మేజర్ న్యూస్ : రామంతపూర్ డివిజన్ లో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన ప్రజలు, ఎప్పుడు ఆ గల్లీల్లోకి పోయిన ఆప్యాయంగా పలుకరించే ప్రజలంతా ఎంపీఆర్ కు బ్రహ్మరథం పట్టారు. నీకు గాకుండా ఇంకెవ్వరికి మా ఓటు... గెలిచి రా బిడ్డా అంటూ దీవించి పంపారు. రామంతాపూర్ డివిజన్ లోని సాయి కృాఎష్ణా నగర్, కేసీఆర్ నగర్ కాలనీ, సబేరా కాలనీ, శ్రీనగర్ కాలనీ, తారక రామ కాలనీ, శ్రీరామ కాలనీ, గాంధీనగర్, రాజేంద్ర నగర్, నేతాజీ నగర్, అరవింద నగర్ కాలనీ, టీవీ కాలనీల్లో పరమేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నవంబర్ 30 వ తారీఖున జరిగే ఎన్నికల్లో తమరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని పరమేశ్వర్ రెడ్డి వారికి విజ్ఞప్తి చేశారు

# సమగ్ర అభివృద్ధి జనసేనతోనే సాధ్యం

### గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి కావాల్సినంత అభివృద్ధి చేసుకుందాం

### ఎన్నికల ప్రచారంలో జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ సతీమణి విజయలక్ష్మి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి కావాల్సినంత అభివృఎద్ధి చేసుకుందామని కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి, జనసేన బలపరిచిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ సతీమణి ముమ్మారెడ్డి విజయలక్ష్మి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ త్రివేణి హైట్స్ అపార్ట్మెంట్ దగ్గర నుండి బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సతీమణి శ్రీమతి ముమ్మారెడ్డి విజయలక్ష్మి పాదయాత్రను ప్రారంభించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి బలపరిచిన జనసేన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ 30వ తేదీ జరగబోయే ఎన్నికల్లో ఓటర్ మహాశయులు ఓటు వేసేటప్పుడు ఈవీఎం క్రమసంఖ్య 7,బిజెపి, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఎన్నికల గుర్తు గాజు గ్లాసు గుర్తును చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జనసేన,బిజెపి సిద్ధాంతాలను వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాసు గుర్తు మీద వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మజ, తేజశ్రీ, సిరిచందన, బిజెపి నాయకులు, జనసేననాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలి : పురందరేశ్వరి

ఎల్బి నగర్,మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజలను మాయమాటలతో మోసం చేసిన బిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలని ఆంధ్రప్రదేశ్ బీజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి పేర్కొన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కేపురం డివిజన్ లో బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాంలు యాదవ్ కు మద్దత్తు గా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీళ్లు,నిధులు,నియామకం పేరుతో ఏర్పడ్డ తెలంగాణను మోసం చేసిన కేసీఆర్ పై మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీలో గెలిచి బీఆర్ఎస్ పార్టీ లోకి వెళ్లిన సబితా ఇంద్రారెడ్డి కి ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. మిగులు బడ్జెట్ తో వేరుపడిన తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారని ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను నిండా ముంచారని రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయమైందని,మేడిగడ్డ కమిషన్ లకు కక్కుర్తి పడి నాసిరకం పనులతో కుంగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్ట్ ను పూర్తి చేయకుండా రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగాలకు సకాలంలో జీతాలు అందించలేని పరిస్థితులోకి ఈ రాష్ట్ర ప్రభుత్వం దిగజారిపోయిందని విమర్శించారు.తుక్కుగూడ లో ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఒక వర్గాన్ని కేటాయించి,మహేశ్వరం నియోజకవర్గం లో అర్హులైన పేదవారికి సబితా ఇంద్రారెడ్డి అన్యాయం చేసిందని పురంధరేశ్వరి మండిపడ్డారు. రాష్ట్ర అభివృఎద్ధి కొరకు కమలం గురుతుకు ఓటువేసి అందెల శ్రీరాంలు




యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధ ధీరజ్ రెడ్డి, పిట్టా ఉపేందర్ రెడ్డి, ఆరుట్ల సురేష్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటేయండి

### అరెకపూడి గాంధీ, మాధవరం కృష్ణారావులను భారీ మెజార్టీతో గెలిపించాలి... వాసుదేవరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చేసిన అభివృఎద్ధిని చూసి, కంటి ముందు అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి మరొకసారి ఆశీర్వదించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాసుదేవరావు ఓటర్లను అభ్యర్థించారు. ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రం డెవలప్ మెంట్ కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాతే అభివృఎద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గతంలో జరిగిన అభివృఎద్ధి, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృఎద్ధిని చూడాలన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చే పార్టీలను నమ్మొద్దన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను నమ్మితే మోసపోతామన్నారు. అన్ని విధాలుగా అభివృఎద్ధి పరుస్తున్న ఎమ్మెల్యేలకు అరెకపూడి గాంధీ , మాధవరం కృాఎష్ణారావులకు మరోసారి అవకాశం కల్పించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ గెలువు ద్వారానే నియోజకవర్గం మరింత అభివృఎద్ధి చెందుతుందని తెలిపారు. అభివృఎద్ధి సంక్షేమం లక్ష్యంగా ముందుకెళ్తున్న కేసిఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా అరెకపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్యేగా మాధవరం కృాఎష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించాలని వాసుదేవరావు ప్రజలను కోరారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో తీగుల్ల కిషోర్ గౌడ్, కార్పొరేటర్ సునీత



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కు మద్దతుగా బుధవారం మెట్టుగూడా డివిజన్‌లో ఇంచార్జి నాయకులు తీగుల్ల కిశోర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచార పాదయాత్రలో కార్పొరేటర్ సునిత పాల్గొని స్థానిక ఓటర్లను బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావును భారీ మెజారిటీతో గెలిపించాలని, ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## మలక్‌పేట్ గడ్డ బిజెపి అడ్డ



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: సంరెడ్డి సురేందర్ రెడ్డి మలక్పేట్ నియోజకవర్గంలోని ముసరాంబాగ్ డివిజన్ బస్తీలో గురువారం బిజెపి అభ్యర్థి సంరెడ్డి సురేందర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మరియు స్థానిక నాయకులతో ప్రచారం నిర్వహించారు.మలక్ పేట్ లో గత 15 సంవత్సరాలుగా ఎలాంటి అభివృఎద్ధి జరగకపోవడం సుమారు కొన్ని శతాబ్దాల చరిత్ర ఉన్నటువంటి గడియ నరం బస్తి డెవలప్ కాకపోవడం ఎంఐఎం అలసత్వం ఉందని చెప్పారు.ఈ ఎలక్షన్ తనను గెలిపించాల్సిందిగా మలక్పేట్ వాసులను సంరెడ్డి సురేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో బొక్క మధుసూదన్ రెడ్డి, దేవేందర్ ,బండారి నవీన్, రమేష్ రెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ పథకాలు

### సీనియర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు తమలపాకుల హర్షలత

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ పథకాలు అమలవుతాయని మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ సీనియర్ మహిళా నాయకురాలు తమలపాకుల హర్షలత అన్నారు. గురువారం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని అల్కాపురి, యాదవ్ నగర్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హర్షలత మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని కోరారు. తెలంగాణలో మన పిల్లల భవిష్యత్తు మారాలంటే రాష్ట్రంలో మార్పు రావాలి. తెలంగాణ ప్రజలను కోరు కేసీఆర్



కుటుంబం మోసం చేస్తున్నదని, రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి బుద్ధి తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అభివృఎద్ధి పేరుతో పార్టీ మారిన సబితా ఇంద్రారెడ్డికి ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శకుంతల, సోని, శిరీషా చౌదరి, నిర్మలారెడ్డి ఉన్నారు. సుచరిత చౌదరి, నాగవల్లి, ప్రేమావతి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు

## కె.పి. విశాల్‌గౌడ్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు రాబోతున్నా యని కె.పి. విశాల్గౌడ్ పేర్కొన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం, వీరస్వామినగర్లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కె.పి. విశాల్గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షుడు కె.ఎం. ప్రతాప్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కె.పి. విశాల్గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో ఉంటున్న ఆంధ్రప్రదేశ్కు చెందిన 26 కులాల వారిని ఓసీ నుంచి బీసీగా గుర్తించడానికి ప్రయత్నిస్తానన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ఇంటింటికీ తిరిగి వివరించారు. బీసీ బంధు పథకం కుత్బుల్లాపూర్ గ్రామంలో ఎవరికి ఇచ్చారో తెలుసుకోవాలన్నారు. గతంలో వరద బాధితులకు గ్రామంలో పది వేల రూపాయలను అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగులకు, వృాఎద్ధులకు, వితంతువులకు పెన్షన్లను, అర్హులైన పేదవారికి కొత్త తెల్ల రేషన్కార్డులను ఇప్పిస్తానన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే రజకుల కోసం కుత్బుల్లాపూర్ మార్కెట్ సమీపంలో దోబీఘాట్ను ఏర్పాటు చేయడానికి కృాఎషి చేస్తానన్నారు. కుత్బుల్లాపూర్ గ్రామంలో గతంలో మేము చేసిన అభివృాఎద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. అన్ని గల్లీలలో సిసి రోడ్లను వేయించానన్నారు. ప్రస్తుత పాలకులు గ్రామానికి ఏమీ చేయలేదు, వారివల్ల ఎలాంటి అభివృాఎద్ధి జరగలేదు. తెల్ల రేషన్ కార్డు ఉంటే పేదవారికి సంక్షేమ పథకాలను అందించాల్సి వస్తుందని, తెల్లరేషన్ కార్డులను రాకుండా చేశారన్నారు. కుత్బుల్లాపూర్ గ్రామంలో రోడ్డు వెడల్పు చేసిన సందర్భంలో ఇంటిని, స్థలాలను కోల్పోయిన వారికి నష్ట పరిహారం అందించడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదవారు చదువుకోవ డానికి అందుబాటులో ఉంటుందన్న ఉద్దేశంతో మా నాన్న ఇంటర్మీడియట్ కాలేజిని కుత్బుల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయిస్తే దాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే బహదూర్పల్లికి తరలించారన్నారు. కుత్బుల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని ఎమ్మెల్యే తండ్రి కబ్జా చేసి అమ్ముకోగా దానిని కబ్జాకు గురికాకుండా కాపాడి అప్పటి కాంగ్రెస్ పార్టీ హయాంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థాపింప చేశారన్నారు. దానిని ఇప్పుడు 24 గంటలు అందుబాటులో ఉండేలా ప్రయత్నిస్తానన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఇప్పుడు దానిని కూడా కుత్బుల్లాపూర్ గ్రామం నుంచి తరలించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. మొహమాటంతో ఓటేయకుండా కుత్బుల్లాపూర్ గ్రామంలో మేము చేసిన అభివృాఎద్ధి పనులను చూసి ఓటెయ్యాలన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి కొలను హన్మంత్రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార శ్రీనివాస్, నాయుడు, రమణ, నక్క ప్రకాష్, రషీద్, జయమ్మ, దోసడ పాండు, ఉలిపి వెంకటేష్, బాబు, బల్వంత్రెడ్డి, మల్లికార్జున్, నటరాజ్, భుట్టో శేఖర్, సత్తిరెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# దీపక్‌రెడ్డికి అడుగడుగునా ఆదరణ

### -షేక్‌పేట్ డివిజన్‌లో ప్రచారానికి విశేష స్పందన

### - జూబ్లీహిల్స్‌లో బీజేపీకి పెరుగుతున్న మద్దతు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి అడుగడుగునా ఆదరణ లభిస్తోంది. ఎన్నికల ప్రచారంలో ఆయనకు విశేష స్పందన వస్తోంది. నియోజకవర్గంలో పార్టీకి రోజురోజుకీ మద్దతు పెరుగుతోంది. ఈ క్రమంలో నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్‌లో గురువారం చేపట్టిన ప్రచారం సందర్భంగా స్థానికులు దీపక్‌రెడ్డికి సాదరంగా స్వాగతం పలికి తమ మద్దతు తెలియజేశారు. అంతేగాక వివిధ కుల సంఘాల పెద్దలు ఇప్పటికే దీపక్‌రెడ్డిని కలిసి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు జాతీయ నాయకత్వం కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. ఇప్పటికే కిషన్‌రెడ్డి, ఖుష్‌బూ, నిర్మలా సీతారామన్, దగ్గుపాటి పురందేశ్వరి తదితరులు దీపక్‌రెడ్డికి మద్దతుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొన్నారు. మరోవైపు స్థానిక యువత పెద్ద ఎత్తున బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నట్లు కనిపిస్తోంది. గురువారం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డితో కలిసి నిర్వహించిన బైక్ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ర్యాలీ సాగిన రోడ్లన్నీ కాషాయమయంగా మారిపోయాయి. తలకు కాషాయ పగిడీలు ధరించి, భారత్ మాతాకీ జై, జై బీజేపీ, జై మోడీ, జై దీపక్ అన్నా, అంటూ యువకులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఇదిలా ఉండగా రోజురోజుకీ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి పార్టీ నాయకులు ఇక్కడి బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డి పట్ల ప్రజలు ఎంతో ఆదరణ చూపిస్తున్నారని, ఈ ఎన్నికల్లో విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. షేక్‌పేట్ డివిజన్‌లోని వివేకానందనగర్, లక్ష్మీనగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ తదితర బస్తీలు, కాలనీల్లో గురువారం జరిగిన ప్రచారంలో లంకల దీపక్‌రెడ్డితోపాటు డివిజన్ బీజేపీ అధ్యక్షులు శివకుమార్, బీజేపీ సీనియర్ నాయకులు చరక మహేష్, కంది మోహన్‌రెడ్డి, వినాయకరాజ్, సుమలత, శంకర్, సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి

## మరోసారి భారీ మెజార్టీతో గెలిపించండి : ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ



హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృాఎషి చేస్తుందని శేరిలింగంపల్లి పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని హాఫీజ్ పెట్ లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి అరెకపూడి గాంధీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థించారు. ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి సీఎం కేసీఆర్ కృాఎషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు అందచేయాలని అన్నారు. శేరిలింగంపల్లిలో గెలువు తథ్యమని అన్నారు. పేదలు, వృాఎద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నెలనెలా పెన్షన్లు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, శ్రేయభిలాషులు ,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచే పార్టీకే మా ఓటు : ఆళ్ల రామకృష్ణ



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః కుల గణన ద్వారా బీసీ రిజర్వేషన్ లు పెంచుతామని ప్రకటించే పార్టీకే ఓబీసీ లు ఓటువేయనున్నారని, ఆల్ ఇండియా ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షులు, ఆళ్ళ రామ కృష్ణ స్పష్టం చేశారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఆల్ ఇండియా ఓబీసీ విద్యార్థి అసోసియేషన్,ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు జి. కిరాణకుమార్, సాయి కిరణ్, ఉర్సు కొండల్, బొమ్మ ప్రవీణ్ మల్లేష్ శివాయాదవ్ లతో కలిసి రామ కృష్ణ మాట్లాడుతూ బీహార్ తరహాలో తెలంగాణ లో సైతం కుల గణన చేపట్టి ఈబిసి రిజర్వేషన్ లు పెంచుతామని ప్రకటించాలిసిన అవసరం రాజకీయ పార్టీలకు ఉందని గుర్తు చేశారు.బీసీ పేరుతో ప్రధాని గా చలామణి అవుతున్న మోడీ బీసీ కుల గణన చేపట్టడం అసాధ్యం అని సుప్రీం కోర్టులో అఫిడవిట్ సమర్పించి బీసీ లను నిట్టనిలువునా ముంచారని ఆరోపించారు. తెలంగాణ ఎన్నికల తర్వాత దేశ వ్యాప్తంగా కలిసివొచ్చే విద్యార్థి సంఘాల తో కలిసి దేశ రాజధాని ఢిల్లీ లో భారీ ఉద్యమాన్ని చేపట్టానున్నట్లు కిరణ్ కుమార్ వెల్లడించారు.

# జూబ్లీహిల్స్ శ్రీ చైతన్యలో ఘనంగా 'గ్లోబల్స్ ఎక్స్‌పో'







హైదరాబాద్, మేజర్‌న్యూస్ : స్థానిక జూబ్లీహిల్స్‌లోని శ్రీ చైతన్య సిబిఎస్ఇ శాఖలో గురువారం గ్లోబల్ ఎక్స్‌పో ప్రదర్శన ఘనంగా జరిగింది. సాంఘిక, సామాజిక శాస్త్రాల్లోని వివిధ అంశాల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ప్రిన్సిపాల్ నిరోష చేతులమీదుగా ప్రారంభమైన ఈ ఎక్స్‌పోలో విద్యార్థులు అనేక ప్రాజెక్టు నమూనాలను, ఆనకట్టల నమూనాలను, నగరాల ఆకృతులను తయారు చేసి ప్రదర్శించడం విశేషం. ఈసంద ర్భంగా ప్రిన్సిపాల్ నిరోష మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న మేధా సంపత్తిని, సృజనాత్మకతను వెలికి తీయడంలో శ్రీ చైతన్య ఎప్పుడూ ముందుంటుం దని, అందుకు ఇలాంటి ప్రదర్శనలే నిదర్శనమని, ఇంత అద్భుతమైన ప్రదర్శనలను తయారుచేసిన విద్యార్థులను వారికి దిశా నిర్దేశం చేసిన అధ్యాపకులను అభినందించారు. ఈకార్యక్రమానికి ప్రత్యేకించి విద్యార్థులను ఉపయుక్తంగా మలిచిన అధ్యాపక బృందాన్ని, అందుకు వారిని ప్రోత్సహించిన ప్రిన్సిపాల్‌ను శ్రీ చైతన్య విద్యార్థుల అకడమిక్ డైరెక్టర్ సీమ, జి.ఎం. నాగేంద్ర, స్టేట్ కోఆర్డినేటర్ సతీశ్‌లు అభినందించారు. ఈకార్యక్ర మంలో డీన్ శ్రీనివాస్, కోఆర్డినేటర్ జయకుమార్, సివిల్స్ ఇన్‌చార్జి ప్రణీత్, సి/ఎం ఇన్‌చార్జి సత్యనారాయణ, సాంఘిక శాస్త్ర అధ్యాపక బృందం నాగ సునీత, ప్రియాంక, సెలీనాలు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : 129- సూరారం డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్ వద్ద జరిగిన కార్యక్రమంలో హజ్రత్ జిందా షా మదర్ ర. ఆ. భిల్లా 105వ వార్షిక ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ ను గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, చోటు బాబా, సిద్ధిక్, ఫెరోజ్, మధుమోహన, అమీర్ అలీ ఖాన్, మొయిజ్, అన్ను, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధే నా ధ్యేయం

- కొత్తగా పుట్టుకు వచ్చిన నాయకులతో అప్రమత్తమై మెలగాలి
- గల్లీ గల్లీలో నెలకొన్న సమస్యలు తెలిసిన వాడిని నేను
- మళ్లీ ఆశీర్వదించి గెలిపించండి- మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి
- ఎల్బీనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :లింగోజిగూడా డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని శాతవాహన కాలనీ,కాకతీయ కాలనీ,బ్యాంక్ కాలనీ,ప్రగతి నగర్,న గివోదయ కాలనీ,ఎస్.బి.హెచ్.వెంచర్ 12 వారి సీనియర్ సిటీజన్ల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ భారాస పార్టీ అభ్యర్థి,శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఈ సందర్భంగా సీనియర్ సిటీజన్ల మద్దతు సుధీర్ రెడ్డి కి తప్పకుండా ఉంటుంది అని గుర్తు చేశారు.గతంలో చిన్నపాటి వర్షానికి కాలనీలు జలమయం కావడం జరిగేది అని తెలిపారు.మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకుని గౌరవ ఎమ్మెల్యే కి ఇట్టి పరిస్థితులు వివరించగా ఎమ్మెల్యే స్పందించి బాక్స్ డ్రైన్స్ మంజూరు చేయడం జరిగింది.అలాగే కొన్నికొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి. వాటిని కూడా పరిష్కారం చేయాలని కోరారు.దానిలో బాగంగా నూతన బి.టీ.సీ.సీ.రోడ్లు,పాత డ్రైనేజీ స్థానంలో నూతన డ్రైన్స్ నిర్మించాలని కోరారు.మెట్రో స్టేషన్ వద్ద వాహనాల పార్కింగ్ కోసం శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.ఇప్పటికే సీ.సీ.కెమెరాలు దాదాపు అమర్చడం జరిగింది అని తెలిపారు.మరో 10 సీ.సీ.కెమెరాలు ఎర్పాటు చేస్తే పూర్తి స్థాయిలో సీ.సీ.కెమెరాలు ఎర్పాటు చేసినట్టు ఉంటుంది అని తెలిపారు. చిన్నపిల్లలు ఆడుకోవడానికి నూతన పరికరాలు అమార్చాలని కోరారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దాదావు ప్రధాన సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా ప్రణాళికబద్ధంగా పరిష్కారం చేస్తామని తెలిపారు.అలాగే ఇట్టి బాక్స్ డ్రైన్స్ విషయంలో ప్రతిపక్షలు అనవసర రాద్ధాంతం చేసిన వాటిని పట్టించుకోకుండా ముందుకు ఒక అడుగువేసి బాక్స్ డ్రైన్స్ పనులు విజయవంతంగా నిర్మించడం జరిగింది అని తెలిపారు.ఇప్పుడు ఎంత పెద్ద వర్షం వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరదనీరు సాఫీగా ప్రవహిస్తోంది అని తెలిపారు.నియోజకవర్గ అబివృాఎద్దే తన లక్ష్యం అని తెలిపారు.ఎక్కడ ఏ సమస్యలు ఉన్నాయో తనకు తెలుసు అని తెలిపారు.ఇప్పుడు కొత్తగా వచ్చేవారి నాయకుల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని తెలిపారు.వారికి ఏ గల్లీ ఎక్కడ ఉందో తెలియదు అని అన్నారు.కావున నియోజకవర్గ అభివృాఎద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి అభివృాఎద్ధి కోసం బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వర్రప్రసాద్ రెడ్డి,సీనియర్ నాయకులు మేక రాజశేఖర్ రెడ్డి,చిత్తలూరి వెంకటేశ్వర్లు,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త మధు సాగర్,మాజీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,తిలక్ రావు,రాకేశ్ టాగుర్,వెంకట్ రెడ్డి,ఆశిష్ కాలనీ వాసులు గోపాల్ రెడ్డి,కృాఎష్ణ రెడ్డి,సంజీవ రావు,సతీష్ కుమార్,జయరాం,మోహన్ రెడ్డి, శ్రీనివాస్,పెద్ది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలుకు ఆకర్షితులై చేరికలు

- బండారి లక్ష్మారెడ్డి కే మా సంపూర్ణ మద్దతు



ఉప్పల్ మేజర్ న్యూస్ : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని సకల జనుల సంక్షేమానికి భరోసా ఏర్పడిందని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో, హబ్సిగూడ డివిజన్, నవరంగ్ గూడ (వుకట్ నగర్) కు చెందిన 150 మంది మహిళలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో రాగిడి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ★ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ మహిళల సంక్షేమం కోసం వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నారన్నారుప్రోత్సహిస్తున్నారన్నారు, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో సౌభాగ్యలక్ష్మి పథకాన్ని చేర్చిందని, అర్హులైన మహిళలకు ప్రతి నెలా రూ.3వేల జీవన భృాఎతిని అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ వ్యాప్తంగా మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ, భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. మహిళలకు పెద్దపీట వేసిన కేసీఆర్ నాయకత్వాన్ని ఆశీర్వదించాలని, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమలో డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బి.వి. చారి, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, కాలేరు జై నవీన్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, కైసర్, రాజ్యలక్ష్మి, కదీర్, అబ్బు, యూసఫ్, శంకర్, మోసిన్, షానుర్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపిస్తే .. అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారులకి రావడం ఖాయమని, ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపిస్తే... అందుబాటులో ఉండి కూకట్ పల్లి నియోజకవర్గంను అభివృాఎద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ అన్నారు. గురువారం బాలానగర్ డివిజన్ ఇందిరా నగర్ లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ కార్యకర్తలు 50 మంది యువ వికాస్ పథకంకు ఆకర్షతులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామ న్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ నెలా మహిళలకు రూ. 2500 అందిస్తామని చెప్పారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. గృాఎహ జ్యోతి ద్వారా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గోట్టిముక్కల వెంకటేశ్వరావు, డివిజన్ ప్రెసిడెంట్ మధు ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడు అజహరుద్దీన్





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అజహరుద్దీన్ ఆ పేరు వినగానే యువత లో ఉత్సాహం. క్రికెటర్ గా దేశమంతా సంచలనం కలిగిన వ్యక్తి, శక్తీ. అజారుద్దీన్ అత్యంత అర్హత, ఉన్నత విద్యావంతుడు, అతను భారత క్రికెట్ జట్టును శిఖరాగ్రానికి నడిపించే ప్రతిష్టాత్మకమైన ప్రపంచ కప్పు సాధించగల సామర్థ్యాన్ని కలిగిన వాడు, తద్వారా భారతదేశాన్ని క్రికెట్లో అత్యున్నత స్థాయికి నడిపించాడు, అతను అలాంటి అనేక విజయాలను సాధించాడు. అతను భారతదేశపు స్టార్ అని అందరికీ తెలుసు. అజారుద్దీన్ వంటి చురుకైన, చురుకైన నాయకుడి నాయకత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృాఎద్ధికి మరింత కృాఎషి చేసేందుకు కృాఎషి చేసే, పట్టుదలతో కూడిన వ్యక్తిత్వాన్ని తీసుకురావడం నేడు అవసరం. జూబ్లీహిల్స్ నుండి కాంగ్రెస్ నాయకుడిగా ఎన్నుకోని, ప్రజలకు సేవ చేసే సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృాఎద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు యువకులు, మహిళలు బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున్న చేరుతున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్ అన్నారు. బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడుఎం.రాకేశ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు డాకూరి సాయి వరుణ్ ముఠాగోపాల్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముషీరాబాద్లో గత ఐదు సంవత్సరాలల్లో జరిగిన అభివృాఎద్ధిని చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందగా బీఆర్ఎస్ లో చేరుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో డివిజన్ ఇన్చార్జీలు అజయముదిరాజ్, నాయ్చుకులు ఆర్.మోజస్, శ్రీటనివాస్ యాచదవ్,పచ్చుశురాం, శ్రీచకాంత్, నవీన్, మజుదిగౌండ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## చార్మినార్‌లో ఈ సారి చారిత్రాత్మక విజయం సాధిస్తాం

**గతంలో కంటే ఎక్కువ మెజార్టీ సాధిస్తాం**

**ఎంఐఎం నాయకులు మోసిన్ బలాల...మహ్మద్ గౌస్**



చార్మినార్, మేజర్ న్యూస్: చార్మినార్ ని యోజకవర్గంలో గతంలో కంటే ఈసారి భారీ మెజార్టీతో ఎంఐఎం అభ్యర్థి మీర్ జుల్ఫికర్ అలీ విజయానికి పనిచేస్తున్నామని చార్మినార్ నియోజకవర్గ ఆ పార్టీ ఇన్ ఛార్జ్ మోసిన్ బలాల స్పష్టంచేశారు. గురువారం చార్మినార్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ గౌస్ తో కలసి ఆయన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మోసీన్ బలాల మాట్లాడుతూ చార్మినార్ నియోజకవర్గంలో కుల, మతాలకు అతీతంగా ఎంఐఎం పార్టీ పనిచేసిందని, ప్రజలంతా తమ పార్టీ వైపే మొగ్గు చూవుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎంఐఎంకు ప్రత్యర్థులే లేకుండా పోయారని ఆయన వెల్లడించారు. మజ్లిస్ చేసిన అభివృాఎద్ధితో ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న పాల్గొంటున్నారని వెల్లడించారు. ఈ ప్రజా స్పందనయే ఎంఐఎం ఆదరణను తెలియజేస్తోందన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథాలను నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ఎంఐఎం పార్టీ నేతలు, కార్యకర్తలు ఎంతో కృాఎషి చేశారన్నారు. దీని ఫలితంగా ఈ ఎన్నికల్లో ప్రజలు ఎంఐఎంకు పెద్ద ఎత్తున్న మద్దతు తెలువుతున్నారని వెల్లడించారు. సీనియర్ మజ్లిస్ నాయకులు మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా చేపట్టిన అభివృాఎద్ధి కారణంగా ఎంఐఎంకు ప్రజలు పెద్ద ఎత్తున్న ఆదరణ చూపెడుతున్నారన్నారు. ఘాన్సీ బజార్, వురనావూల్ డివిజన్లలోని పలు మురికివాడలతోపాటు హిందూవులుండే పలు కాలనీలలో కోట్లాది రూపాయల అభివృాఎద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రజలు తమ వైపు ఆకర్షితులయ్యారని ఆయన వెల్లడించారు. గతంలోకన్న ఎక్కువ మెజార్టీ తో మజ్లిస్ అభ్యర్థి మీర్ జూల్ఫికర్ అలీను గెలిపించి అనదుద్దీన్ ఓవైసీ, అక్బరుద్దీన్ ఓవైసీకి కానుకగా అందిస్తామన్నారు.

# కాంగ్రెస్, బిజెపి అబద్ధాల మాటలు ప్రజలు నమ్మొద్దు

## కూకట్ పల్లి ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం : గోనె శ్రీనివాసరావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ బిజెపి ఎన్నికల్లో భాగంగా ఓట్ల కోసం వస్తున్న వారిద్దరిని మాటలను ప్రజలు నమ్మొద్దని ఆని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోనే శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. స్వార్థ రాజకీయాలతో అబద్దాలకు పునాదుల మీద కాంగ్రెస్, బిజెప పార్టీలు పబ్బం గడుతున్నాయన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఎన్నికల రాగానే ఇతర పార్టీల నాయకులు వచ్చి మాయమాటలు చెప్పి ఓటు వేయించుకొని వెళ్తారని, అలాంటి వారిని నమ్మకుండా నిజంగా అభివృద్ధి చేసే నాయకునికి ఓటు వేయాలని అన్నారు. ఈ ఎన్నికల్లో మాధవరం కృష్ణారావుకు 50 వేల పైనే



మెజార్టీ రావడం ఖాయమన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంను రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత మాధవరం కృష్ణారావుకి దక్కుతుందన్నారు. ఈనెల 30న సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మరోసారి ఆశీర్వదించి నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని గోనె శ్రీనివాస రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పలుకాలనీలలో బిజెపి అభ్యర్థి ఎన్విఎస్ఎస్ పాదయాత్రగా ప్రచారం



ఉప్పల్ మేజర్ న్యూస్ : ఉప్పల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పలు కాలనీలో పాదయాత్ర చేస్తూ తన ప్రచారాన్ని జోరు పెంచారు, హబ్సిగూడ డివిజన్ లో గంగా జమున అపార్ట్మెంట్స్ లో కార్పొరేటర్ కక్కినేని చేతన హరీష్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఆ తర్వాత రామంతపూర్ డివిజన్ లో బాలకృష్ణ నగర్, సాయి కృష్ణ నగర్ ఆర్టీసీ కాలనీలలో, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తో కలిసి ప్రచారం నిర్వహించారు. గురువారం ఆయన మీర్పేట్ డివిజన్ లోని హెచ్ బి కాలనీ, తిరుమల నగర్ , మంగాపురం కాలనీ, ఇందిరా నగర్, ఇందిరా నగర్ ఫేస్ టు, వెంకటేశ్వర నగర్, కాలనీలలో ప్రభాకర్ కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే గాని ఉప్పల్ ను పట్టించుకున్న పాపన్న పోలేదని విమర్శించారు. ప్రజలు ఇబ్బంది పడుతుంటే సమస్యలను చూస్తూ కాలం గడిపారే తప్ప ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. తనను మరోసారి గెలిపిస్తే.. ప్రతి కుటుంబానికి సంక్షేమం అందేందుకు కృషి చేస్తా, చిరయ వ్యాపారులకు అండగా నిలుస్తా, వారికి అవసరమైన రుణాలు అందిస్తా, వారి ఉపాధి మార్గాలను మరింత విస్తృతం చేస్తా పోటీ ప్రపంచంలో వారు నిలదొక్కుకునేలా సహకరిస్తా అని అన్నారు మళ్లీ ఎన్నికల్లో గెలిస్తే ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తానని తెలిపారు.

# తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రవేశపెట్టిన క్లాస్ బి ఆటోక్లేవ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎన్బయో గ్రూప్ ఏజి గ్రూప్ ఎజి ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్లాస్ బి ఆటోక్లేవ్లను ప్రవేశపెట్టడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తమ ఇన్ఫెక్షన్ నియంత్రణ, శానిటైజేషన్ ప్రోటోకాల్లను విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉన్నాయి. తిస్పందనగా, ప్రభుత్వం నెలవారీ అంటువ్యాధుల నియంత్రణ సమీక్షలను ప్రారంభించింది. తెలంగాణ ఆరోగ్య శాఖ తాజా వార్షిక నివేదిక ప్రకారం, రాష్ట్రంలోని 300 ఆసుపత్రులలో 10 మాత్రమే యాంత్రిక లాండ్రీ వ్యవస్థను కలిగి ఉన్నాయి మరియు 204 సౌకర్యాలు మాత్రమే నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ () ధృవీకరణను కలిగి ఉన్నాయి. బోర్డ్ మెంబర్ గ్లోబల్ బిజినెస్ హెడ్ కరోలినా మత్రాకా, ఎన్బియో గ్రూప్ ఏజి బిజినెస్ హెడ్ ఆఫ్ ఇండియా ప్రశాంత్ ఆరెర్ మాట్లాడుతూ ఏపీ , తెలంగాణ రాష్ట్రాలు మాకు ప్రాధాన్యత రాష్ట్రాలు . అతి తక్కువ వ్యవధిలో, మేము కాంపాక్ట్ పోర్టబుల్ ఫీచర్తో సహా మా అత్యాధునిక ఉత్పత్తులు విస్తృత శ్రేణికి సులభంగా అందుబాటులో ఉండేలా చూసుకుంటూ, ప్రధాన భారతీయ మెట్రో నగరాల్లో బలమైన ఉనికిని ఏర్పరచుకున్నాము అని అన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డి దంపతులు

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చందానగర్ మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర్ రెడ్డి దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చందానగర్ లోని జవహర్ నగర్ కాలనీలో గల సునీత ప్రభాకర్ రెడ్డి స్వగృహంలో, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో దంపతులిద్దరూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. దంపతులు ఇద్దరికీ జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీత ప్రభాకర్ రెడ్డి అనుచరులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నామరూపాలు లేకుండా తుడుచుకు పోయిందని గుర్తు చేశారు. రెండు దశాబ్దాలకు పైగా తెలుగుదేశం పార్టీలో సేవ చేసి ఎంతో గుర్తింపును తెచ్చుకున్న సునీత దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరడం హర్షనీయమని జగదీష్ ప్రశంసించారు. శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన సునీత దంపతులను కోరారు. అంతకుముందు మాజీ కౌన్సిలర్ సునీత పత్రికల వారితో మాట్లాడుతూ కాంగ్రెస్ శాసనసభ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ పట్ల మంచి అభిప్రాయం ఉండడం వల్లే రాజకీయాల్లో తిరిగి చేరడం జరిగిందని



తెలిపారు. సుదీర్ఘకాలం రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చామని చెప్పారు. శేష జీవితం గడపాలనుకున్న తమకు జగదీశ్వర్ గౌడ్ వ్యక్తిత్వం తమను మళ్లీ రాజకీయాల్లోకి వచ్చే విధంగా చేసిందని సునీత ప్రభాకర్ రెడ్డి చెప్పారు. పార్టీ విజయానికి తన శక్తి మేరకు కృషి చేస్తానని సునీత విలేకరులకు చెప్పారు.

# ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గెలుపు కోసం కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ప్రచారం



చందానగర్,మేజర్ న్యూస్ : రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు పోవాలంటే మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ ని గెలిపించాలని కోరుతూ గురువారం డివిజన్ పరిధిలోని మాధవ్ బృందావన్ అపార్ట్మెంట్స్,గిరిజా మార్వెల్ అపార్ట్మెంట్స్ లలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.సీఎం కేసీఆర్తోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ను గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కార్పొరేటర్ అన్నారు.

# గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల్లో ఎంపీఆర్



కాప్రా, మేజర్న్యూస్ : హెచ్.బీ కాలనీ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో మైనారిటీ సోదరులు ఎంతో పవిత్రంగా భావించే గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ జన్మదిన వేడుకలు



హయత్ నగర్ మేజర్ న్యూస్:ప్రచారంలో భాగంగా హాయత్ నగర్ బంజారా కాలనీలో బి.ఎస్.పి పార్టీ ప్రచారంలో భాగంగా గడప గడపకు ఏనుగు గుర్తు బలం ప్రయాణం చేస్తుంది. తెలుపుతూ గురువారం ఆర్ఎస్ ప్రవీణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బి .ఎస్ .పి. పార్టీ అభ్యర్థి గువ్వల సాయి రామకృష్ణ ముదిరాజ్. సమక్షంలో బహుజన బిడ్డ తెలంగాణ ఉద్యమకారుడు జెనిగే విష్ణు వర్ధన్ . బీఎస్పీ నాయకులు, హాయత్ నగర్ డివిసన్ కాటపాక .శివ కుమార్, ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెనుగంటి సంపత్. మహరాజ్,ఇంచార్జ్ పావురాల అశోక్,శశికుమార్, మహిళ బీఎస్పీ నాయకులు ఘనంగా ప్రచారం నిర్వహించి తెలంగాణలో బహుజన పార్టీని గెలిపించాల్సింగా కోరారు .



కుషాయిగూడ హోల్ సేల్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ గౌడ్ ఆహ్వాన మేరకు ఉప్పల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ వి ఎస్ ప్రభాకర్ హోల్సేల్ కూరగాయల మార్కెట్ ను సందర్శించి గతంలో తన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ మార్కెట్ సముదాయాన్ని పరిరక్షించాలని కంతదారులకు హోల్సేల్ వ్యాపారులకు హమాలీలకు న్యాయం జరిగేటట్టు చూశారని మరొకసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని మరింతగా ఈ మార్కెట్ ను అభివృద్ధి పరుస్తారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో హోల్సేల్ వ్యాపారస్తులు హమాలీలు కాంటాదారులు కాంటదారులు మరియు స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు

# బీజేపీలో జోరుగా చేరికలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: బీజేపీ లోకి చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. గురువారం హయత్నగర్ డివిజన్ శుభోదయ కాలనీ, సత్యానగర్ కాలనీల్లోని బీఆర్ ఎస్ నాయకులు కమలం పార్టీలో చేరారు. స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, శుభోదయ కాలనీ అధ్యక్షుడు ఇట్టగోని నర్సింహా ఆధ్వర్యంలో 50 మంది బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి రంగారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ బండారి భాస్కర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్‌లో కాంగ్రెస్ హెూరాహెూరీ ప్రచారం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని (హిమాయత్ నగర్ డివిజన్)లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుతిన్న కేసీఆర్ ప్రభుత్వానికి ఓట్లు వేయొద్దని ఖైరతాబాద్ నియోజకవర్గంలో దానం నాగేందర్ ఎమ్మెల్యే అయ్యాక ఖైరతాబాద్ చేసింది ఏమీ లేదని తన స్వార్థానికే ప్రజలని వాడుకున్నాడని ఈ విషయాన్ని అందరూ గుర్తించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని దత్త నగర్, జనార్దన్ బాడ, చంద్రానగర్, చాంది నగర్, ఓల్డ్ కమల స్థానిక ఓటర్లను కలిసి తనకు ఓటు వేసి ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని, తన తండ్రి పిజెఆర్ లాగా అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూస్తానని ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తామని ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండే నాయకులు కావాలా లేక ఎలక్షన్ ల ముందు వచ్చి పోయే నాయకులు కావాలా ఆలోచించాలని, ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని, పేదలందరికీ కాంగ్రెస్ హయంలోనే న్యాయం జరిగిందని, విజయ రెడ్డి గుర్తు చేశారు. పార్లమెంటు



సభ్యురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు , పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డిసెంబర్ నెలలో అద్భుతం ఆవిష్కరించబోతోంది :హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : డిసెంబర్ నెలలో అద్భుతం ఆవిష్కరించబోతోందని ధీమా వ్యక్తం చేస్తూ, తెలంగాణలో ప్రజాధనాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 125డివిజన్ గాజులరామారం లోని చిత్తారమ్మ దేవస్థానం వద్ద నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని 1000 మందితో పెద్ద ఎత్తున పాదయాత్రగా బయలుదేరి రోడ్ షో ప్రారంభించారు. టీ టైం పాయింట్ మీదుగా ఇందిరా నగర్, చంద్రగిరి నగర్ వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకి తెలపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గారెంటీల గురించి వివరిస్తూ వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో పాటు తదుపరి మార్గ మధ్యలో ప్రజలకు అభివాదం చేస్తూ పాదయాత్రగా ముందుకు సాగుతూ శ్రీనివాస నగర్ చౌరస్తా మీదుగా మీసేవ శ్రీరామ్ నగర్ చౌరస్తా నుండి సుభాష్ చంద్రబోస్ నగర్ గుండా రోడ మెస్త్రీ నగర్ మీదుగా చివరగా అక్ష మస్జిద్ వద్ద రోడ్ షో ముగిసింది. ఈ రోడ్ షో నందు బిఆర్ఎస్ పార్టీ కి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జ్యోత్స్నా శివారెడ్డి, సంజీవ్ రెడ్డి, జహంగీర్ భాయ్, ఎండీ. లాయక్ , శ్రీదర్ వర్మ, బోయిని వెంకట్, సంపత్ సింగ్, మహమ్మద్ గఫ్ఫార్, రహీమ్, కలీమ్ , షేక్ మెహబూబ్, మహ్మద్ అహ్మద్, అజయ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో బీజేపీని గెలిపించండి...అభివృద్ధి చేసి చూపిస్తాం

## గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలో బీజేపీని గెలిపిస్తే అభివృఎద్ధి అంటే చూపిస్తామని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు.గురువారం నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీలో గడప గడప కు తిరుగుతూ బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నదని అన్నారు...రాష్ట్ర



ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో బిజెపి కి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్, హనుమంత్ నాయక్,రాణి, శేఖర్, వెంకటేష్, యాదయ్య, అరుణ్ గౌడ్, ప్రసాద్, దేవందర్,శ్రీను, రాజు,తిరుపతి, రాయుడు , ముర్గ వినయ్, బాలరాజు, వుప్ప నర్సింగ్ నాయక్,రాజు, శ్రీను,కాలనీ వాసులు డివిజన్ నాయకులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎవరెన్ని రకాలుగా మభ్య పెట్టినా ప్రజలు కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారు



## ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలతో అధికారంలోకి రాబోతుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం గచ్చిబౌలి డివిజన్ లోని రాయదుర్గం నుండి ఖాజాగూడ , నానక్ రామ్ గూడా , గౌలిదొడ్డి , గోపన్నపల్లి ,ఎన్టీఆర్ నగర్, లంబాడి తండా , నల్లగండ్ల వరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాథ్ యాదవ్ తో కలిసి రోడ్ షో నిర్వహించారు. అనంతరం శేరిలింగంపల్లి డివిజన్ లోని లింగంపల్లి, లింగంపల్లి మార్కెట్ లో ప్రచారంలో భాగంగా పాదయాత్రలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో వస్తున్న ఆదరణ చూస్తుంటే ప్రభుత్వం పై వ్యతిరేకత స్పష్టంగా కనపడుతుందన్నారు. ఎవరెన్ని రకాలుగా మభ్య పెట్టినా ప్రజలు కాంగ్రెస్ పార్టీ తో ఉన్నారని రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంగారి రాజేందర్ 'జింబో 'బహుముఖ ప్రజ్ఞాశాలి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : న్యాయమూర్తిగా వృఎత్తి గతంగా, కవిగా, కథా రచయితగా, అనువాదకునిగా ప్రవృఎత్తి గతంగా తెలుగు భాషకు విశేషమైన సేవలు అందిస్తున్న మంగారి రాజేందర్ జింబో బహుముఖ ప్రజ్ఞాశాలి అని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. గురువారం పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో మంగారి రాజేందర్ ,'నేను- నా రచనలు' శీర్షిక న తమ జీవితం సాహిత్య జీవితంపై ప్రసంగం చేశారు.కార్యక్రమంలో ఆచార్య శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేశారు. మంగారి రాజేందర్ తన స్వీయ జీవితం గురించీ, రచనల గురించి వివరిస్తూ వేములవాడలో జన్మించానని, తన తండ్రే తనకు ఆదర్శమని తెలిపారు. మనిషిని మనిషిగా మలిచే విషయంలో సాహిత్యం దోహదపడుతుందని, సాహిత్యం సాధించే ప్రయోజనం అదేనని అన్నారు, న్యాయవాదిగా, న్యాయమూర్తిగా సేవలు కొనసాగిస్తూనే చట్టాల గురించి, న్యాయవ్యవస్థ గురించి అందరికీ తెలిసేలా వ్యాసాలు రచించానని,సాహిత్యం లో అవే అంశాలు కథా వస్తువులుగా చేసుకున్నానని రాజేందర్ అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి గౌరీ శంకర్ విశిష్ట అతిథిగా ప్రసంగిస్తూ జింబో కలం పేరుతో రచనలు చేస్తున్న మంగారి రాజేందర్ కొన్ని సంవత్సరాల కిందటే న్యాయమూర్తిగా తెలుగులో తీర్పు వెలువరించిన ఘటన సంచలమైందని తెలిపారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగత ఉపన్యాసం చేస్తూ తెలుగు సాహిత్యంలో రావిశాస్త్రి తర్వాత రచన స్వభావం రీత్యా మంగారి రాజేందర్ గణనీయులన్నారు.



ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూస రాజు కు ఎం ఆర్ పీ ఏస్ నేతలు సంఘీభావం గా ఆర్ టీ సీ క్రాస్ రోడ్స్ కరపత్రం ఆవిష్కరించారు.
**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## ఎన్ఎస్‌యూఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా మందడి మణిదీప్ యాదవ్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఎన్ఎస్‌యూఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా మందడి మణిదీప్‌యాదవ్ ను నియమించారు. గొల్లకిడికి పురానాపూల్ కు చెందిన మణిదీప్ కోటిలోని ప్రగతి మహా విద్యాలయంలో డిగ్రీ పూర్తిచేసారు.సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, సికింద్రాబాద్ పీసీసీ అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్,తెలంగాణ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు అభిజిత్ యాదవ్‌లకు మణిదీప్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. సాఠశాల ,కళాశాల విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వాటి పరిష్కారానికి కృషిచేయడమేగాక నిరంతరం విద్యార్తులకు అందుబాటులో ఉండటమే తన లక్ష్యమని మణిదీప్ హామీ ఇచ్చారు. **-ముషీరాబాద్,మేజర్ న్యూస్ :**

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ కాలనీలో టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నుండి పాదయాత్రలో అరికెపూడి శ్యామలాదేవి, కార్పొరేటర్ రోజాదేవి , డాక్టర్ భార్గవి, అరికెపూడి ప్రణీత, రంగారావు, భాస్కరరావు సంజీవరెడ్డి, జె పురేందర్ రెడ్డి, తాండవ కృఎష్ణ, కార్తీక్ రావు, శ్రీధర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. వివేకానంద నగర్ కాలనీ రామకృఎష్ణ వీధిలో తిరిగి కారు గుర్తుకు ఓటు వేయవలసిందిగా ప్రతి ఓటరు కలిసి తెలియజేశారు.

సూర్య

శుక్రవారం
24 నవంబర్ 2023

# కుటుంబ పాలనకు చరమ గీతం పాడుదాం

**-పార్టీలకతీతంగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి సామ రంగారెడ్డిని గెలిపించుకుందాం -ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅవినీతి రహిత పాలన కోసం, ఎల్బీనగర్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కోసం మార్పు కోసం అందరికి అందుబాటులో ఉండే బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించుకోవడానికి ఎల్బీనగర్ ప్రజలంతా సిద్దంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. బుధవారం రాత్రి వనస్థలిపురంలో నిర్వహించిన కమ్మ వారి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎల్బీనగర్ బిజెపి అబ్యర్థి సామ రంగారెడ్డితో కలిసి దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇపుడు ఆ సంగతి మరిచి పోయి తమ కుటుంబం ఆస్తులను పెంచుకోవడం పైనే దృష్టి సారించారన్నారు. తమ జేబులు నింపుకోవడానికి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రాజెక్టులు నిర్మిస్తు తెలంగాణ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ కుటుంబానికి దుక్కుతుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలను అప్పుల కుప్పలుగా మారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల పద్దలు ఇద్దరూ తెర వెనుక స్నేహితులే అన్నారు. గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ఇస్తున్న హామీలన్ని ఆచరణకు సాధ్యం కావన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు కావనే విషయం కర్నాటకను చూస్తే అర్ధమవుతుందన్నారు. కుటుంబ నేపద్యంలేని పాలన, దేశ బద్రత కోసం ధృఢమైన నిర్ణయాలు తీసుకున్న ఘనత నరేంద్రమోడీ ప్రభుత్వానిదన్నారు. సమాజమే దేవాలయం, పేదలే దేవుళ్లు అన్న స్వర్గీయ ఎన్టీఆర్ నినాదానికి సబ్‌కా సాథ్ సబ్ కా విశ్వాస్ అనే బిజెపి నినాదానికి భావ సారూప్యత ఉందన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన టీడీపికి, బిజెపికి భావ సారూప్యత ఉందని రెండు పార్టీలు కూడా పేదల గురించి ఆలోచించేవన్నారు.

ఆత్మ బంధువులారా ఆశీర్వదించండి ః సామ రంగారెడ్డి

ఎల్బీనగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి మాట్లాడుతూ తనకు ప్రజల కొరకు పని చేయడం తప్ప పదవుల కోసం లాబీయింగ్ చేయడం రాదన్నారు. తాను ఏనాడు పదవుల కోసం పార్టీ మారలేదన్నారు. తనను ప్రజలు కలవడం కంటే, తాను ప్రజలను కలవడానికి ఎక్కువ ఇష్టపడతానన్నారు. తాను ఏపార్టీలో ఉన్నా ఆ పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి పార్టీ పెద్దల నిర్ణయాన్ని శిరసావహించి పని చేశానన్నారు. తనకు అన్యాయం జరిగినా కూడా ఎన్నడూ ఎవ్వరిని విమర్శించలేదన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో గతంలో జరిగిన ప్రస్తుతం జరగుతున్న స్వార్ధ రాజకీయాలను గమనించి ఎలాంటి పదవి లేకున్నా గత 16 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉన్నతనకు ఈ సారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. తన రాజకీయ ప్రస్తానం ప్రారంబం నుంచి ఈ ప్రయాణంలో తాను ఎదుర్కొన్న ఒడిదుడుకులు, తనకు జరిగిన వెన్నుపోటు మోసాల గురించి యావత్ కమ్మ ఆత్మ బంధువులందరికి తెలుసన్నారు. సామాజిక సేవతో పాటు రాజకీయాల్లో కూడా చురుకైన ఎల్బీనగర్‌లోని కమ్మ ఆత్మీయ బంధువులందరూ తనను ఆశీర్వదించాలని ఈ సందర్భంగా సామ రంగారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ బిజెపి ఎన్నికల ఇన్‌చార్జ్ కర్ణాటక ఎమ్మెల్యే మునిరత్నంనాయుడు, వనస్థలిపురం బిజెపి అధ్యక్షులు నూతి శ్రీనివాస్, మల్లు స్వరాజ్యం కూతురు పాతూరి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి ఆధ్వర్యంలో కార్తీక మాసోత్సవాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ :తిరుమల తిరుపతి దేవస్థానము హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యములో నిర్వహించ బడుతున్న కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా మనగుడీ మంగళ కౌశిక ద్వాదశి సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలకు సంబందించి బ్యానర్ ను చతుర్వ్వేధుల సత్యనారాయణ సహాయ కార్యనిర్వాహణ అధికారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మీ, ప్రోగ్రాం అసిస్టెంట్ గూడూరు హరినాథ్, హిందూ ధర్మప్రచార మండలి సభ్యులు టి సురేందర్ మంగళ కౌశిక వ్రతాల నిర్వాకులు సుధా కిరణ్ కుమార్ స్వామి చిన్నతూండ్ల, నీలం జయసూర్య నీలాద్రినగర్ గోపాలదాసు విష్ణు స్వామి దిల్వార్ఖాన్ పల్లి, పి నారాయణ స్వామి కార్వాన్, కనకయ్య టిటిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చతుర్వేదుల మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పురస్కరించుకుని 21.11.2023 నుండి 27.11.2023 వరకు కార్తీక మాస విశిష్టత ప్రవచనములు దీపోత్సవము హైదరాబాదు జిల్లా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చిక్కడపల్లి నందు, రంగారెడ్డి జిల్లా శ్రీ లక్ష్మీ గణపతి దుర్గ భవాని సమేత మల్లికార్జున స్వామి దేవాలయం గణేష్నగర్ నాగోల్ నందు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆదర్శనగర్ ఐడిపిఎల్ నందు, వికారాబాద్ జిల్లా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం తాండూరు నందు ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృఎపకి పాత్రులు కావలసిందిగా కోరడమైనది.

## అందరూ మంచిగా ఉండాలంటే కాంగ్రెస్‌కు ఓటెయ్యండి



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ :కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెరిగిన ధరలను తగ్గించి అందరిని సౌభాగ్యవంతులను చేస్తుందని గోషామాల్ అభ్యర్థి సునీతారావు అన్నారు. ఈ సందర్భంగా గోషామాల్ నియోజకవర్గంలోని పలు బస్తీల్లో కార్యకర్తలతో కలిసి పర్యటించి ప్రజలకు కాంగ్రెస్ హామీలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు . ఈ ఎన్నికల్లో తనతో పాటు కాంగ్రెస్ ను ఆశీర్వదిస్తే ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 కు గ్యాస్ ,వృాఎద్ధులకు పెన్షన్ పెంపు వంటి పథకాలను అందజేస్తుందని అన్నారు .గోషామా నియోజకవర్గంలో జరుగుతున్న ఫార్మసీ దందాను తాను అరికెడతానని హామీ ఇచ్చారు .చేయి గుర్తుపై ఓటేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు .నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృాఎద్ధి మాత్రమే కనిపిస్తుందని ప్రస్తుత ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన అభివృాఎద్ధి శూన్యమని ప్రజలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,మహిళా నాయకులు ,ఆత్మీయులు ,అభిమానులు ,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోషకాహారం పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది : డాక్టర్ డి రమేష్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ () స ర్వేలో పట్టణ ప్రాంతాల్లో 33.8% మంది, గ్రామీణ తెలంగాణలో 33% పిల్లలు ఎదుగుదల లోపంతో ఉన్నారని కనుగొన్నారని సికింద్రాబాద్లోని యశోద హాస్పిటల్స్ పీడియాట్రిక్స్ అండ్ నియోనాటాలజీ విభాగాధిపతి, డిఎన్ బి పీడియాట్రి క్స్ ప్రోగ్రాం హెడ్ డాక్టర్ డి రమేష్ అన్నారు.సరైన ఎదుగుదలకు తోడ్పడటానికి, పిల్లలకు ఐదు ఆహార సమూహాల నుండి వచ్చే స్థూల, సూక్ష్మ పోషకాల మంచి మిశ్రమం అవసరం. అవి కూరగాయలు, పండ్లు, ప్రోటీన్, పాడి, తృాఎణధాన్యాలు. అందు వల్ల, ఆరోగ్య కరమైన సంపూర్ణ ఎదుగుదలకు అవసరమైన ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పిల్లలకు అందేలా తల్లిదండ్రులు సమతుల్య ఆహారాన్ని అందించాలని అన్నారు.సమతుల్య ఆహారం, అవసరమైనప్పుడు పోషకాహార సప్లిమెంట్ పానీయాలు, ఆకర్షణీయమైన కార్య కలాపాల కలయిక మన పిల్లలు వారి అభివృాఎద్ధి లక్ష్యాలను చేరుకోవడానికి, వారి పూర్తి సామర్థ్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చేందుకు శక్తినిస్తుందని చెప్పారు.పిల్లల ఎదుగుదలకు ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ కీలకం. అయితే కొన్నిసార్లు కాల్షియం, ఐరన్, జింక్ వంటి పోషకాలు 50% వరకు మాత్రమే పిల్లవాడు తినే ఆహారం నుండి గ్రహించబడతాయి. పోషకాహార సప్లిమెంట్లు ద్వంద్వ పాత్రను పోషిస్తాయి, పోషకాహార అంతరాలను తగ్గించడం లేదా సాధారణ ఆహార వినియోగం నుండి ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాల శోషణను మెరుగు పరుచుకోవాల్లన్నారు .

# దేశం కోసం త్యాగం చేసిన కుటుంబం

**-దేశాభివృద్ధి కోసం కట్టుబడి ఉన్న కాంగ్రెస్‌కు మద్దతు పలుకుదాం**

**-నీతి నిజాయితీ రాజకీయ నేత మధుయాష్కిని గెలిపించుకుందాం**

**-వనస్థలిపురం కమ్మ సోదరుల సమావేశంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశం కోసం త్యాగం చేసిన కుటుంబం, దేశాభివృద్ధికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఉందని అందుకోసం నీతి నిజాయితీ గల నేత ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది మధు యాష్కి గౌడ్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. భావితరాల బాగు కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని ఆయన సూచించారు. వనస్థలిపురం కమ్మ సోదరుల ఆత్మీయ సమావేశంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ది మధు యాష్కిగౌడ్‌తో కలిసి తుమ్మల నాగేశ్వర్ర్‌రావు పాల్గొని కర్నాటక ఎన్నికల ప్రభావం తెలంగాణ మీద పడ్డట్లు, రాబోయే ఎన్నికల ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై పడుతుందని అందుకోసం ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ అబివృద్ధి ఆ రోజుల్లోనే జరిగిందన్నారు. ధరణితో అనేక దారుణాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు పై పెట్టన ఏ కేసుకు ఎలాంటి ఆధారాలు లేవని తుమ్మల తెలిపారు. ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది మధు యాష్కిగౌడ్ మాట్లాడుతూ నీతి నిజాయితీ నాయకునిగా నిరంతరం ప్రజల మధ్య ఉంటు ప్రజా సేవ కోసం పని చేస్తానని తనను ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబు అరెస్ట్ వెనుక కేసీఆర్, మోఢీల పాత్ర కీలకంగా ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని పూర్తి సమయం ప్రజా సేవకే అంకితం చేస్తానని యాష్కి హామీ ఇచ్చారు. వ్యక్తిని, వ్యక్తిత్వాన్ని చూసి నీతి నిజాయితీ గల నాయకుడిగా పేరున్న తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కమ్మ సోదరులు రామారావు, పాలడుగు సురేంద్ర, కర్నాటి క్రిష్ణమూర్తి, యలమంచిలి భాను ప్రసాద్, వేణుగోపాల్‌రావు, ప్రభాకర్, నల్లగల రవి, సాంబయ్య, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్లో దోపిడీ రాజ్యం పోవాలంటే బిజెపి రామరాజ్యం పాలన రావాలి

**– జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్లో దోపిడీ రాజ్యం పోవాలంటే బిజెపి రామరాజ్యం పాలన రావాలని జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో బీజేపీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి వాకర్స్ ను కలిసి వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఎల్బీనగర్లో బీఆర్ ఎస్ దోపిడీ రాజ్యాన్ని అంతమొందించడానికి మార్పు కోసం ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఎల్బీనగర్ ప్రాంతం కంటే వేగంగా కాంగ్రెస్ నుండి గెలిచి బీఆర్ ఎస్లో పార్టీలో చేరిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆస్తులు కూడపెట్టడంలో చాలా అభివృాఎద్ధి చెందాడని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా నియంతలా కల్వకుంట్ల కుటుంబం పాలన చేస్తుందో అదే విధంగా ఎల్బీనగర్లో ఒక్క నియంతలా అవినీతి, దోపిడీ, ప్రజలను అణచివేతకు గురి చేస్తున్నదన్నారు. అలాంటి పాలనకు ముగింపు పలకడానికి ఓటు అనే ఆయుధంతో బీఆర్ ఎస్కు ప్రజలు బుద్ధి చెప్పాలని, మీ అమూల్యమైన ఓటు 4వ నెంబర్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

## అవినీతి రహిత పాలన కోసం బిజెపికి మద్దతు పలుకుదాం

-కమలం పువ్వు గుర్తుకు ఓటేసి సామ రంగారెడ్డిని గెలిపించుకుందాం

-బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ వెంకటేశ్వర కాలనీలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ని గెలిపించాలని కోరుతు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం అవినీతి రహిత పాలన కోసం బిజెపిని గెలిపించాలని అందుకోసం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి సామ రంగారెడ్డి ని గెలిపించాలని కోరారు. ప్రజలంతా డబుల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురు చూస్తున్నారని ఆ దిశగా ఎల్బీనగర్ నియోకవర్గం ప్రజలు బిజెపి గెలుపుకు మద్దతు పలుకుతున్నారన్నారు. ప్రచారానికి కాలనీల వాసుల నుంచి మంచి స్పందన వస్తుందని ప్రజల మద్దతుతో ఎల్బీనగర్‌లో బిజెపి గెలుపు ఖాయమని ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకే మా మద్ధతు : ఎరుకల సంఘం జేఏసీ



అంబర్‌పేట, మేజర్‌న్యూస్: ఎరుకల సామాజిక వర్గాన్ని అన్నిరంగాల్లో వెనక్కి నెట్టిన బిఆర్ ఎస్ పార్టీ, తమను ధగా కు గురించేసిందని, తమ పూర్తి మద్దతు కాంగ్రెస్ పార్టీ కి ఇస్తున్నట్టు తెలంగాణ ఏకలవ్య ఎరుకల సంఘాల జేఏసీ ఆరోపించింది. ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతినిధులు సుల్తాన్ యాదగిరి, రఘు, రాధాకృష్ణ, కోన బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో ఎరుకల యువత ఆత్మ భలి ధానాలు చేసుకున్న కుటుంబాలకు ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయలేదని, ఉద్యమం లో జాతి మొత్తం ఉద్యమం లో పాలు పంచున్నామని వారు గుర్తు చేశారు. తమకు భవిష్యత్ లో బీఆరెస్ ద్వారా ఎలాంటి మేలు జరుగదని భావించి.. రాష్ట్రం లోని సుమారు ఏడు లక్షల ఎరుకలు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో సంపద పెంచాలి, దానిని సరైన పద్ధతిలో పేదలకు పంచాలి : హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో సంపద పెంచాలి, దానిని సరైన పద్ధతిలో పేదలకు పంచాలి అన్నదే కాంగ్రెస్ విధానమన్న, అందుకు అనుగుణంగానే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించారని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ నడుచుకుంటుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ శ్రీరామ్ నగర్ కి చెందిన నందు గౌడ్ ఆధ్వర్యంలో శ్రీనివాస నాయక్, సునీల్, ఆనందం, అజయ్ గౌడ్ తో పాటు వారి మిత్రబృాఎందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# కంటోన్మెంట్‌లో కారు జోరు

-బీఆర్‌ఎస్‌కు జై కొట్టిన దళితసంఘాలు

-లాస్యనందితను కలిసిన మాల సంఘం ప్రతినిధులు

-లాస్య నందితకు మాల సంఘం సంపూర్ణ మద్దతు

-కంటోన్మెంట్ అభివృద్ధికి పాటుపడతానన్న లాస్య నందిత



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; దళిత సంఘాలన్నీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ముఖ్యంగా ఆడబిడ్డ వెన్నంటి ఉంటామని మాలసంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ మేరకు మాలసంఘం ప్రతినిధులు.... కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితను మర్యాదపూర్వకంగా కలిసి, తమ మద్దతును తెలిపారు. కారుగుర్తుకే ఓటేస్తామని ప్రతినబూనారు. ఈ సందర్భంగా తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన మాల సంఘం ప్రతినిధులకు లాస్యనందిత ధన్యవాదాలు తెలిపారు. అన్ని సామాజికవర్గాలు తనకు సంపూర్ణ మద్దతు పలకడం మరిచిపోలేనని చెప్పారు. తనకు ఈ స్థాయిలో సపోర్ట్ లభించడం చూస్తుంటే.. భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. తనపై నమ్మకంతో మద్దతు ప్రకటిస్తున్న కంటోన్మెంట్ ప్రజలందరికీ రుణపడి ఉంటానన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత తప్పకుండా పెండింగ్ పనులను పూర్తి చేస్తామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న లాగే తాను కూడా ప్రజాసేవ చేసి, కంటోన్మెంట్ అభివృద్ధికి పాటుపడతానని లాస్య నందిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దివంగత ఎమ్మెల్యే సాయన్న సతీమణి గీతమ్మ, మాల సంఘం ప్రతినిధులు సుమన్, చన్నేశ్వర్, పరశురాం, అప్పు, దాసరి విశాల్, ఈసడి శ్రీనివాస్, శ్రీరాములు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌కు ప్రతి ఒక్కరు మద్దతుగా నిలిచి బీఆర్‌ఎస్ గెలుపుకు కృషి చేయాలి : ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ





మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మాదాపూర్ డివిజన్ లోని పలు కాలనీ వాసులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.. గురువారం వారు సమావేశమై తమ మద్దతు నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ పాల్గొని ప్రసంగించారు. తనకు మద్దతు ప్రకటించిన కాలనీ వాసులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రూ. 9 వేల కోట్లతో అభివృాఎద్ధి చేశామని అన్నారు. మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని గాంధీ కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృాఎద్ధి చేసిన సీఎం కేసీఆర్కు ప్రతి ఒక్కరు మద్దతుగా నిలిచి బీఆర్ఎస్ గెలుపునకు కృాఎషి చేయాలని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన అనంతరం సీఎం కేసీఆర్ ప్రణాళికా బద్ధంగా తెలంగాణను అభివృాఎద్ధి చేసి.. దేశంలోనే అగ్రగామిగా నిలిపారని తెలిపారు. నేడు ఏ గ్రామంలో చూసినా సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీలు, వీది దీపాలు, విశాలమైన లింకు రోడ్లు ఏర్పడ్డాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించిన ఇంటింటికీ తాగునీరు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, దళితబంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్.. తదితర పథకాలతో ఇంటింటికీ లబ్ధి చేకూరిందని తెలిపారు.

## శేరిలింగంపల్లి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న గాంధీని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపిద్దాం : కార్పొరేటర్ ఉప్పలపాటి





మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి అభివృాఎద్ధికి అహర్నిశలు కృాఎషి చేస్తున్న అరెకపూడి గాంధీని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని టిఎన్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి జరగాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ లకు బహుమతిగా ఇద్దామని అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలో సుమారు, రూ 100.కోట్లకు పైగా నిధులు వెచ్చించి డివిజన్ లోని అన్ని కాలనీలలో సౌకర్యవంతమైన రహదారులు, తాగు నీరు, డ్రైనేజీలు, వరద కాలువలు, పార్కులు వంటి ఎన్నో మౌలిక వసతులను కల్పించారని కార్పొరేటర్ ఉప్పలపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రాంనగర్ డివిజన్లోని బాగ్ లింగం పల్లి లో బూత్ నంబర్ 200 నుంచి 225 వరకు ఇంటింట్చుటి ప్రచారం చేయడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా రామ్ సిందే మాజీ మంత్రులు ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నవారు. రావడం జరిగింటది మరియు మాంటు సింగ్ బీహార్ ఎమ్మెల్యేరావడం జరిగింది స్థానిక కార్పొరేటర్ రవి చారి అసెంబ్లీ క్డటన్వీనర్ ంభీమేష్ రామ్ పాల్గొనడం జఛీట్చరిగింది కలకోట అరుణ్ కుమార్ డివిజన్ ప్రెస్చిడెంట్ పాల్గొన్నారు ,ముషీరాబాద్ మేజర్ న్యూస్

## కూకట్‌పల్లి బస్ డిపోలో ప్రగతి చక్ర త్రైమాసిక పురస్కారాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి బస్ డిపో లో గురువారం ప్రగతి చక్ర త్రైమాసిక వురస్కారాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి డిపో ఏసిపి వేణుగోపాల్ రెడ్డి, ఈ డి. వెంకటేశ్వర్లు, కుష్ కుష్ ఖాన్, డివ్యూటీ ఆర్ ఎం ఓ కవిత లు హాజరయ్యారు. కూకట్ పల్లి డిపోలో పనిచేస్తూ ఉత్తమమైన ప్రతిభను కనబరిచిన వారికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు త్రైమాసిక వురస్కారాలను అందజేశారు. కూకట్ పల్లి డివిజన్ కి ఆర్టీసీ ఉద్యోగుల సమక్షంలో అవార్డులను, వురస్కారాలను అందజేశారు. కూకట్ పల్లి డిపో మేనేజర్ ఇసాక్ బిన్ మహమ్మద్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద






గాజులరామారం మేజర్ న్యూస్ : ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందించే బీఆర్ఎస్ పార్టీని ఆదరించి మరోసారి అవకాశం ఇచ్చి అభివృాఎద్ధి చేసుకుందామని అన్నారు. గురువారం 125-గాజుల రామారం డివిజన్ పరిధిలోని నారాయణరెడ్డి నగర్ ఫేస్ - 1, పేస్ -2, పోచమ్మ బస్తి, కట్ట మైసమ్మ బస్తి, బతుకమ్మ బండ, నరసింహ బస్తీ, యండమూరి ఎన్క్లేవ్, గాజులరామారం విలేజ్, జీ.వి.భవాని నగర్ లలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నాడు అరకొర నిధులతో ఎటువంటి అభివృాఎద్ధికి నోచుకోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత సంపూర్ణ నిధులతో శరవేగంగా అభివృాఎద్ధి చెందిందన్నారు. నేడు దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే అభివృాఎద్ధిలో ఎంతోమంది ఉన్నారు. గత తొమ్మిదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృాఎద్ధితో డివిజన్లోని అనేక కాలనీలు అభివృాఎద్ధి చెందాయని, రానున్న రోజుల్లో మరింత అభివృాఎద్ధి చేస్తామని తెలిపారు. ఇలా వేగంగా జరుగుతున్న అభివృాఎద్ధిని మరింత వేగవంతం చేసేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ముచ్చటగా మూడవసారి మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన వారు నాగేష్, అరుణ్ వారి మిత్ర బృాఎందం కిరణ్, వంశీ, రమేష్, నరసింహ, రుతిక్, వెంకటేష్, పునీత్ ల తోపాటు 50 మంది చేరారు. మధు మరియు వారి మిత్రబృాఎందం 50 మంది చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, మల్లేష్, సంధ్యారెడ్డి లక్ష్మి, ఆవిద్, మంజుల, చెట్ల వెంకటేష్, రాజేందర్, నారాయణ, ప్రసాద్, తెలంగాణ సాయి, పర్శ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆరే మూడోసారి ముఖ్యమంత్రి

### - డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; బి ఆర్ ఎస్ ప్రభుత్యం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజాదరణ ఉందని ప్రజల మద్దతు బి.ఆర్.ఎస్ పార్టీకే ఉందని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు....ఈరోజు తార్నాక డివిజన్లోని లాలాపేట్, ఆర్య నగర్ మరియు ఇతర ప్రాంతాల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ అభ్యర్థి తిగుళ్ల పద్మారావు గౌడ్ తో కలిసి పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు, తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృాఎద్ధిని సంక్షేమ పథకాలను వివరిస్తూ పాదయాత్ర చేస్తూ గడప గడప కు ప్రచారాన్ని కొనసాగించారు,ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ పాలనలో కష్టాలు చూసిన ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సుపరిపాలనను తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు ఎన్నికల ప్పుడు వచ్చి మాయమాటలు చెప్పే నాయకుల మాట లను స్థానిక ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సికింద్రాబాద్ లో బీఆర్ఎస్ గెలవడం ఖాయమని.. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ గెలువు కోసం యువనేతలు పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీతాఫల్మండి కార్పొరేటర్ కుమారి హేమ శ్యమల మరియు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్‌ను అభివృద్ధి చేసి చూపిస్తా

### - ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్‌న్యూస్ : రావు నగర్ డివిజన్ లో పాదయాత్ర లో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. పలు సమస్యల గురించి విన్నవిస్తూనే, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ చాలా అభివృాఎద్ధి చెందిందన్నారు. ఒకప్పటి తెలంగాణకు ఇప్పటి తెలంగాణకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కేసీఆర్ గారు మూడవసారి ముఖ్యమంత్రి అయితే భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తనకు మద్దతు తెలిపిన అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. తన దృాఎష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ ఎన్నికల తర్వాత పూర్తి చేస్తామంటూ, అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు సోమ శేకర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు, పావని రెడ్డి,డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి,పథ్రాన కార్యదర్శి కుమార స్వామి,నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'అంజనన్నను ముషీరాబాద్‌లో గెలిపించాలి'-రేవంత్‌రెడ్డి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ముషీరాబాద్ నియోకవర్గంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రోడ్‌షో చేసారు.రాంనగర్‌లో జరిగిన సభలో మాట్లాడారు. ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం. అంజన్‌కుమార్ యాదవ్, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముషీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ,మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను కోరారు. అంజన్‌కుమార్ యాదవ్ సికింద్రాబాద్ ఎంపీ గా ఉన్నప్పుడే ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఏపీకి ముఖ్యమంత్రిగా రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడే రాష్ట్రం, ఈ హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. నియోజకవర్గంలో బీజేపీ , బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు.ఔటర్‌రింగ్‌రోడ్డు, హైటెక్ సిటీ, శంషాబా ద్‌అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు,కృష్ణా,గోదావరి నదీజలాలు ఉపయోగం గా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. హైదరాబాద్,సికింద్రాబాద్‌లో కాంగ్రెస్‌లో ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా ,ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండే నేత అంజనన్న అన్నారు. అన్ని బస్తీల ప్రజల సంక్షేమానికి అంజన్ కుమార్ యాదవ్ కృషిచేసారని అన్నారు. అంజన్ కుమార్ యాదవ్ కుటుంబంతో తనకు ఆత్మీయ బంధం ఉందన్నారు. ముషీరాబాద్ కాంగ్రెస్‌దేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి వేలాదిగా తరలివచ్చిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కట్టమైసమ్మ గుడి దగ్గర నుండి అశోక్‌నగర్ చౌరస్తామీదుగా ,ఆర్టీసీ క్రాస్‌రోడ్స్,భోలక్‌పూర్ మీదుగా రేవంత్‌రెడ్డి రోడ్ షో సాగింది.ఈ రోడ్‌షోలో వేలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు ,మహిళలు పాల్గొ న్నారు. బైక్‌ర్యాలీతో రోడ్‌షోలో రేవంత్‌రెడ్డి వెంట భారీ సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు ఓటేసి ప్రజలు మోసపోవద్దు

### : బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : అభివృద్ధి కొరకు ,భవిష్యత్తు కొరకు ,మంచి పాలనను అందించే ..భారతీయ జనతా పార్టీ,కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని శేరిలింగంపల్లి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ అన్నారు.గురువారం రవికుమార్ యాదవ్ కు మద్దతుగా మియాపూర్,మాదాపూర్ డివిజన్ పార్టీ శ్రేణులు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ కు ఓటు బీఆర్ఎస్ కు సీటు , రెండు పార్టీలు ఒక్కటే మీ ఓటు వృాఎధా చేసుకోవద్దని అన్నారు.ప్రజలు అందరూ గమనించాలని కోరారు.అభివృాఎద్ధి కొరకు ,భవిష్యత్తు కొరకు ,మంచి పాలనను అందించే ..భారతీయ జనతా పార్టీ,కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని రవికుమార్ యాదవ్ ఓటర్లను కోరారు.

## సుధీర్ రెడ్డిని ఓడించాలి



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః నియోజకవర్గం లో పేరుకు పోయిన అనేక సమస్యల పరిష్కారం తమను గెలిపించడం ద్వారానే జరుగుతుందని, ఎల్ బి నగర్ స్వతంత్ర అభ్యర్థులఫోరమ్ ఉమ్మడి అభ్యర్థి మంచాల శ్రీకాంత్ వెల్లడించారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఫోరమ్ ప్రదినిధులు చణ్ముఖ చారి, జోష్నా రెడ్డి, ప్రసన్న కుమార్, నాగ శ్రీనివాస్, రత్న కుమార్ లతో కలిసి శ్రీకాంత్ మాట్లాడుతూ అవినీతి కి కేర్ అప్ అడ్రెస్ గా నిలిచిన దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ఓటమే లక్ష్యం గా నియోజకవర్గం లోని ప్రజలఓట్లు చీలి పోకూడా స్వతంత్ర అభ్యర్థులు అందరూ కలిసి ఒక్కరే భరి లో ఉండాలని తనను బల పర్చుడం జరిగిందన్నారు. నిరుద్యోగ సమస్య, ఉపాధి, నివాస గృాఎహల లేమి ఎల్ బి నగర్ నియోజకవర్గం లో కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయని, విద్యా, వైద్యం. మెరుగు పరచాలిసిన అవసరం ఉందన్నారు. అవినీతిని పారదోలడం ఫోరం లక్ష్యం అన్నారు.

## రైతులు, మహిళల శ్రేయస్సే లక్ష్యంగా 6 గ్యారంటీ పథకాలు : కె.ఎం. ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రైతులు, మహిళల శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ 6 గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టారని, ఆరు పథకాలకు అపూర్వ స్పందన లభిస్తోందని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షుడు కె.ఎం. ప్రతాప్ అన్నారు. గురువారం శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచార సామాగ్రితో కూడిన కిట్ బ్యాగ్లను రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షుడు కె.ఎం. ప్రతాప్ బూత్ల వారీగా 132 జీడిమెట్ల డివిజన్ కో ఆర్డినేటర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయిలో డెలిగేట్స్ ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరించాలన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎన్నికల ప్రచారం ఎలా చేయాలో డెలిగేట్లకు దిశా నిర్దేశం చేశారు. అందరూ సమిష్టిగా కృషిచేసి పార్టీ విజయం కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం మాజీ కౌన్సిలర్ ఎస్. శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం రాత్రి వనస్థలిపురం రోడ్ షో కార్యక్రమానికి విచ్చేసిన టి పిసిసి అధ్యక్షుడు రేవంత్రెడ్డి సమక్షంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కిగౌడ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీనివాస్కు రేవంత్రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదుయాష్కి గెలుపుకోసం కృషి చేయాలని ఈ సందర్భంగా రేవంత్రెడ్డి సూచించారని అందుకోసం కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ముందుకు సాగుతానని శ్రీనివాస్ తెలిపారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కౌన్సిలర్ బుచ్చి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ :సబ్బండ వర్గాల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడినప్పటినుంచి సబ్బండ వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారని కౌన్సిలర్ బుచ్చి రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కె.పి. వివేకానందకు మద్దతుగా దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట ఇందిరమ్మ కాలనీ 19వ వార్డులో కౌన్సిలర్ బుచ్చి రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ కాలనీలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగింది. కారు గుర్తుకు ఓటు వేసి వివేకానందని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా లయన్ సురేష్ కుమార్ మండా జన్మదిన వేడుకలు



కాప్రా, మేజర్ న్యూస్ : ప్రముఖ వ్యాపార వేత్త,లయన్ సురేష్ కుమార్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, లయన్ బొజ్జ రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు కమలా నగర్ అసోసియేషన్ సభ్యులు, మరియు సంఘసేవకులు పలువురు వక్తలు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు చేస్తున్న సేవలను అభినందించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి,లయన్స్ జిల్లా గవర్నర్ కట్టంగూర్ హరీష్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, ఇన్నా రెడ్డి కేసరి నరసింహా రెడ్డి,కార్పొరేటర్ శిరీష సోమశేఖర రెడ్డి,మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి, లయన్ ఏ వి ఆర్ దత్తు, నాగన్న, శ్రీనివాస్ రెడ్డి, మనోజ్ కుమార్ యాదవ్,రవికుమార్ యాదవ్,ఎం ఎన్ చారి, బూడిద జనార్ధన్, కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, లయన్స్ క్లబ్ సభ్యులు, సంఘసేవ కులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

### సర్పంచ్ గౌర ప్రభాకర్



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 23) మహేశ్వరం నియోజకవర్గంలో ఈ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో మహేశ్వరం బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని సర్పంచ్ గౌర ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నుండి 20 మంది కార్యకర్తలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ నుండి 20 మంది యువకులు అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఎంపీటీసీ రేఖ బాబురావు, సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలను మోసం చేస్తున్నారని నరేంద్ర మోడీ గారి పాలనలో అందరినీ సమానంగా చూసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీకి పట్టం కడతారని అన్నారు. మహేశ్వరంలో అందేల శ్రీరాములు యాదవ్ ను మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్న బిక్షపతి, అమరేందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలకు విముక్తి : కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలకు విముక్తి లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం, అవినీతిని నిర్మూలించి, కుటుంబ దోపిడీని అరికట్టి, సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 డివిజన్ స్టార్ లైట్ అపార్ట్మెంట్స్ వారి విజ్ఞప్తి మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సందర్శించి వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకుని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ అందరి మద్దతు తెలపాలని అభ్యర్థించడంతో పాటు మీ సమస్యలు అన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆళ్ల ప్రకాష్, ప్రవీణ్, పండరి, నాగరాజు, యూసుఫ్, మహమ్మద్ మెయిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్మికుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి ఎమ్మెల్యే కేపీ వివేకానంద





జీడిమెట్ల మేజర్ న్యూస్ : కార్మికుల అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం నిరంతరంగా శ్రమిస్తోందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. గురువారం జీడిమెట్లలోని హమాలీ వర్కర్స్ యూనియన్ వద్ద ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంతో హయాంలో కార్మికుల, కర్షకుల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ముచ్చటగా మూడవసారి భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు వుప్పాల భాస్కర్, సిఐటియు జిల్లా నాయకులు లక్ష్మణ్, హమాలి సంఘ సభ్యులు బీరప్ప, స్వామి, దేవదానం, సుంకి రెడ్డి, దుర్గా నాయక్, భాష, అశోక్ రెడ్డి, దుర్గయ్య, బీరయ్య పాల్గొన్నారు.

## లెక్సస్ డిజైన్ అవార్డ్ ఇండియా 2024కి అద్భుతమైన స్పందన

### ఆరు విభిన్న రంగాల్లో కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానం

సోమాజిగూడా/మేజర్ న్యూస్:ఇండియా, 23 నవంబర్ 2023 లెక్సస్ ఇండియా డిజైన్ అవార్డ్స్ ఇండియా 2024 అసాధారణమైన ప్రతిస్పందనను పొందుతుంది అని నిర్వాహకులు తెలిపారు మంచి రేపటి కోసం రూపకల్పన చేయాలనే వారి దృష్టిని పెంపొందించడం ద్వారా కొంతమంది గొప్ప వ్యక్తుల ను గుర్తించ గలిగామని నిర్వాహకులు తెలిపారు. గత సంవత్సరం కంటే మెరుగైన ఎంట్రీ లు అందాయని తెలిపారు.ప్రపంచ వేదికగా, లెక్సస్ ప్రారంభించిన ప్రతిష్టాత్మక డిజైన్ పోటీ, మెరుగైన భవిష్యత్తు యొక్క సారాంశంతో ప్రతిధ్వనించే వినూత్న మరియు స్థిరమైన పరిష్కారాలను వ్యక్తీకరించడానికి డిజైన్ నిపుణులకు ఒక నూతన మార్గా న్వేషనకి దారి చూపుతుందన్నారు. అవార్డుల ను గ్రహించేందుకుఆరు విభిన్న డిజైన్ కేటగిరీలు – కాన్సెప్ట్, ఇండస్ట్రియల్, టెక్స్టైల్, ఫర్నీచర్, బిల్ట్ ఎన్విరాన్మెంట్ మరియు టెక్ – పోటీ ఎంట్రీల ప్రవాహాన్ని చవిచూసింది, పారిశ్రామిక డిజైన్ అత్యధిక సమర్పణలను పొందింది, ఫర్నిచర్ డిజైన్ దగ్గరగా ఉంది. ముఖ్యంగా, లెక్సస్ డిజైన్ అవార్డ్స్ వినూత్న దృక్కోణాలు మరియు మార్గదర్శక డిజైన్లను ప్రదర్శిస్తూ అభివృద్ధి చెందుతున్న డిజైన్ స్టూడియోలు మరియు అనుభవజ్ఞులైన నిపుణులను ఆకర్షించేందుకు దోహదపడుతుంది అన్నారు.

## జనసేన అభ్యర్థి గెలుపు కోసం పూర్తిస్థాయిలో ప్రచారం చేస్తున్న షేక్ షాజహాన్



కె పి హెచ్ బీ కాలనీ మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ మిత్రపక్షాల అభ్యర్థి జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గెలువు కోసం భారతీయ జనతా పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్ నిరంతరం ప్రచారం చేస్తున్నారు. సభలు, సమావేశాలు, నిర్వహిస్తూ ర్యాలీలు, విలేకరుల సమావేశాలు, ఇంటింటికి ప్రచారం, రోడ్ షోలో పాల్గొంటూ జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తు న్నారు. షేక్ షాజహాన్ ప్రచారానికి ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా షేక్ షాజ హాన్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మద్ద తునిచ్చిన మిత్రపక్షాల అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మం చికి మారుపేరు మంచినీ ఆస్వాదించే మంచితనం పరు ల మేలుకోరే అజాత శత్రువు అని కొనియాడారు ప్రేమ్ కుమార్ గెలుపొందితే కూకట్ పల్లి నియోజ కవర్గం అభివృద్ధి కృషి చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు.



# పీజీ, పిహెచ్‌డిలు చదువుకున్న వారిని బర్రెలు, గొర్రెలు కాసుకోమంటున్న కేసీఆర్

● బండి రమేష్‌కు మద్దతుగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రోడ్ షో ● తెలంగాణను ఆగం చేసిన కేసీఆర్‌ను పొలిమేరలు దాటే వరకు తరమాలి ● కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలకు జాబ్ కాలెండర్ విడుదల





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : పీజీ, పిహెచ్‌డిలు చదువుకున్న వారిని బర్రెలు, గొర్రెలు కాసుకోమంటున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, మూసాపేటలలో కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్‌కు మద్దతుగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రోడ్ షోలో ప్రసంగించారు. తెలంగాణను ఆగం చేసిన కేసీఆర్‌ను పొలిమేరలు దాటే వరకు తరమాలి అని పిలుపునిచ్చారు. తెలంగాణలో పేదల పరిస్థితి దారుణంగా ఉందని, ఈ ధరలు, ఈ పాలనతో బతికే పరిస్థితి లేదని రేవంత్‌రెడ్డి అన్నారు. వృద్ధులకు పెన్షన్లు ఇవ్వటం కాదు, ఇంట్లో ఉన్న యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలకు జాబ్ కాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు. అవుటర్ చుట్టూ పక్కల కేసీఆర్, కుటుంబం, అనుచరులు 10 వేల ఎకరాలు కబ్జా చేశారని, కాంగ్రెస్ పార్టీ వస్తే ఆ ఆస్తులను తిరిగి తీసుకుంటామని తెలిపారు. పేదలకు ఇండ్లు కట్టించేందుకు నగరంలో చుట్టూ పక్కల స్థలం లేదనే కేసీఆర్‌కి 10 వేల ఎకరాలు కబ్జా చేయటానికి మాత్రం స్థలం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఎవరూ అడ్డం పడినా ఈసారీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు కబ్జాలకు పాల్పడ్డాడని ఆరోపణలపై, రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయకుల అవినీతిపై, కాంగ్రెస్ పార్టీ అనుచరులపై అక్రమ కేసులు బనాయిస్తున్న పోలీసులపై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విచారణ జరిపిస్తామన్నారు. డిసెంబర్ 9వ తారీఖు, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామన్నారు. ఆరు గ్యారంటీలు, నూరు సీట్లు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో అవినీతిమయమైన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించటం కోసం, హస్తం గుర్తుపై ఓటు వేసి ఘన విజయం చేకూర్చాలి అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలను ఆదుకుంటా మన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల రూ. 2500 అందిస్తామ న్నారు. రైతులకు ఇరవై నాలుగు గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రూ. 400గా ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు రూ. 1200కు చేరుకుందన్నారు. తాము అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పనికి వెళ్లే ప్రతి ఒక్కరికి రూ. 12వేలు అందిస్తామన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. హైదరాబాద్‌కు గోదావరి జలాలను తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ పరిస్థితి ఏంటని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పదేళ్ల బీఆరెస్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రజల్ని నమ్మించి మోసం చేసిన కేసీఆర్.. మళ్లీ మూడో సారి ముఖ్యమంత్రిని చేయాలని వస్తుండు అన్నారు. ఈ ఎన్నికలు దేశ చరిత్రను మలుపు తిప్పివి అన్నారు. ఇవి దొరల తెలంగాణకు... ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్న ఎన్నికలు..దొరల తెలంగాణ కావాలో.. ప్రజా తెలంగాణ కావాలో తేల్చుకోండ న్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మేడ్చల్ కు డిగ్రీ కాలేజీ, వందపడకల హాస్పిటల్ తెచ్చే బాధ్యత మాదన్నారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు.

# బిజెపి బూత్ కమిటీ మీటింగ్



హయత్ నగర్ మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లో బీజేపీ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్ కమిటీ మీటింగ్. అధ్యక్షుల ముఖ్య అతిధిగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ . కర్ణాటక మాజీ మంత్రి, బెంగుళూరు నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు మాట్లాడుతూ. ఎన్నికల ప్రచారానికి ఐదు రోజులు గడువు మిగిలి కావున విస్తృతంగా. కష్టపడితే ఐదు సంవత్సరాలు రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు, సమావేశంలో బిజెపి .పార్టీ సీనియర్ నాయకులు, బూత్ కమిటీ. అధ్యక్షులు.పాల్గొనడం

## స్టార్ క్యాంపైనర్‌గా అవతరించిన చికోటి ప్రవీణ్

**రాష్ట్రవ్యాప్తంగా ప్రచారంలో దూసుకుపోతున్న బీజేపీ స్టేట్ లీడర్ చికోటి ప్రవీణ్**

**పదునైన మాటలతో... ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్న ప్రవీణ్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : అనూహ్యం గా స్టార్ కాంపెయినర్ గా చికోటి ప్రవీణ్ నిన్న మొన్నటి వరకు బీజేపీ తరవున వున్న స్టార్ క్యాంపైనర్ లు పార్టీ మారిపోయిన క్రమంలో తెరపైకి చికోటి ప్రవీణ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారంతో ప్రత్యార్థుల గుండెలో గుబులు వుట్టిస్తున్నారు! చికోటి ప్రవీణ్ మంచి వాక్చాతుర్యం వున్న వ్యక్తి ఎంతటి వారికైనా సమాధానం చెప్పగలను దీట్టా ప్రత్యార్థి తపోవులను ఎత్తిచుపి నాయకులను ప్రజలను తన మాటలతో ఉతేజ పరచగల తెలివి అతని సొంతం! ఇక బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయాలకు చికోటి ప్రవీణ్ తన మాటలతో చమటలు పట్టిస్తునారు. బిఆర్ఎస్ లో నిన్నటి వరకు ఒక శకం ఇక ముందు రాజకీయాలు రంజుగా మారాభోతున్నాయి కిషన్ రెడ్డి ఆదేశాల అనుగుణం గా ప్రత్యార్థుల పై మాటల దాడి చేయటం చూస్తుంటే ఇక రాష్ట్ర పదవి ఇచ్చిన ఆశ్చర్యం లేదు

# మతసామరస్యానికి, అభివృద్ధికి ముందంజ అల్లాపూర్

● ప్రజా ఆశీర్వాద ర్యాలీలో బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు

● అభివృద్ధికి మారు పేరు అల్లాపూర్ డివిజన్ ● కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ కలిసి ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్లో ముస్లిం సోదరులు, హిందూ సోదరులు మతసామరస్యానికి ప్రతీకంగా నిలుస్తూ ఆదర్శంగా ఉన్నారని అన్నారు. ఇందుకు కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అవలంబిస్తున్న విధానాలే కారణమని అన్నారు. అందరం కలిసిమెలిసి నేడు తెలంగాణ రాష్ట్రంలో సుఖసంతోషాలతో జీవిస్తున్నామంటే అది కేవలం బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు. కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్లో పదేళ్ల క్రితం వర్షం వస్తే రోడ్లు బురద మయంగా మారి ఎంతో అస్తవ్యస్తంగా ఉండేవని డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ఒక మురికిగుంటలా మారేదని అన్నారు. దానిని పూర్తిగా ప్రక్షాళన చేసి నేడు అద్దాలాంటి రోడ్లు వేసి భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్లతో సురక్షిత మంచినీరు సరఫరా అందిస్తున్నారని అన్నారు. నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి, షాది



ముబారక్ వంటి సంక్షేమ పథకాలతో నేడు ఆదర్శ నియోజకవర్గంగా మారిందంటే అది కేవలం బిఆర్ఎస్ పార్టీ ప్రభు త్వం వల్లనేనని అన్నారు. అందుకని రాబోయే ఎన్నికల్లో మళ్లీ మన టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును హ్యాట్రిక్ విజయం అందిద్దామని అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు.

# అద్విక్ క్యాపిటల్ లిమిటెడ్ సంస్థ ఏ.ఐ.ఎఫ్ కేటగిరీ - కోసం దరఖాస్తు చేసేందుకు సన్నాహాలు

Advik
Think Innovative

సోమాజిగూడా/మేజర్ న్యూస్: ఆర్బిఐ రిజిస్టర్డ్ ఎన్బిఎఫ్సి అద్విక్ క్యాపిటల్ లిమిటెడ్ సెబి ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ రెగ్యులేషన్స్తో ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ కేటగిరీ – (ఎఐఎఫ్) కోసం లైసెన్స్ కోసం దరఖాస్తు చేయడానికి ప్రణాళికలను రూపకల్పన చేస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. అద్విక్ క్యాపిటల్ దాని ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధిలో రూ. 250 కోట్ల వరకు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుందని మరియు ప్రతిపాదిత ఏ. ఐ.ఎఫ్ యొక్క స్పాన్సర్గా ఫండ్ యొక్క కార్పస్లో 10% పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉందన్నారు. ఇది అద్విక్ క్యాపిటల్ యొక్క వ్యాపార విస్తరణ వ్యూహంలో భాగంగా పోర్ట్ఫోలియోను విస్తృతంగా ఆధారం చేసుకోవడం మరియు భవిష్యత్లో కొత్త ఎడ్జ్ బిజినెస్లలోకి విస్తరించడం, కంపెనీ యొక్క ప్రస్తుత వ్యాపార మార్గాలను అభినందించడం మరియు అనుబంధించడం వంటి లక్ష్యంతో ప్రారంభించబడింది. ప్రతిపాదిత కేటగిరీ ఏ. ఐ.ఎఫ్ సూర్యోదయ రంగాలలో పెట్టుబడి పెట్టాలి, ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలు, తయారీ వంటి వాటితో సహా పరిమితం కాదు. పెట్టుబడి ఈక్విటీ, క్వాసీ ఈక్విటీ లేదా స్ట్రక్చర్ డెట్ రూపంలో ఉంటుంది. రెండవ దశలో, కంపెనీ తన పెట్టుబడుల పాదముద్రలను అటువంటి కార్యాచరణ కానీ ఒత్తిడితో కూడిన ఆస్తులలో విస్తరించాలని భావిస్తోందని తెలిపారు. వ్యూహాత్మక జోక్యాలు, ఆర్థిక మద్దతుతో వీటిని పునరుద్ధరించవచ్చునని, తద్వారా వాటాదారులందరికీ విలువను సృష్టిస్తుందని పేర్కొన్నారు. అద్విక్ క్యాపిటల్ లిస్టెడ్ మరియు అన్లిసెటెడ్ స్పేస్లోని ఈక్విటీ క్యాపిటల్ మార్కెట్లలో తన అనుభవాన్ని పొందుతు, అలాగే పెర్ఫార్మింగ్ క్రెడిట్ స్థలంలో ఫండ్ను వ్యూహాత్మకంగా ఉంచడానికి ప్లాన్ చేయాలన్నట్లుగా పేర్కొంది.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం : బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్

## ప్రచారంలో పాల్గొన్న సినీ నటుడు, బిజెపి ఎంపీ రవి కిషన్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ 128 డివిజన్ పరిధిలోని ఎన్ ఎల్ బి నగర్, వివేకానంద్ నగర్, శ్రీనివాస్ నగర్, రోడమేస్త్రి నగర్, వల్లభాయ్ పటేల్ నగర్లలో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ గోరఖ్ పూర్ పార్లమెంట్ సభ్యులు రవికిషన్ తో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీజేపీ ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజలు విచ్చేసి, కూన శ్రీశైలం గౌడ్ కు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మరోమారు బీఆర్ఎస్ పార్టీకి మరొక సారి అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తారని, పుట్టిన పసిబిడ్డ మీద కూడా లక్షల రూపాయల అప్పు చేసిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే గ్యారెంటీ లేదని, కాంగ్రెస్ పార్టీ స్కీములకు కూడా గ్యారెంటీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్ఎస్ పార్టీకి ఓటేసినట్టేనని అన్నారు. పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్ల పట్టాలు ఇప్పించే బాధ్యత తనదని, బస్తీలలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తానని కూన శ్రీశైలం గౌడ్ ప్రజలకు భరోసా కలిపించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తానని, బస్తీ దవాఖానల అభివృాఎద్ధికి కృాఎషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు. ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం రవి కిషన్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణకు కోట్లాది రూపాలు కేటాయించి అభివృాఎద్ధి పనులు చేసిందని, రాష్ట్రంలో కూడా అధికారంలోకి వస్తే నిజమైన బంగారు తెలంగాణగా మారుస్తుందని అన్నారు. కుత్బుల్లాపూర్ లో బిజెపి అభ్యర్థి శ్రీశైలం గౌడ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టింది : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నదని, రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. గురువారం 129- సూరారం డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్ నందు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ ద్వారా అనేక ప్రాజెక్టులు చేపట్టి నాడు భీడు బారిన భూములను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. వారు చేపట్టిన చర్యలతో సస్యశ్యామలంగా మారిన తెలంగాణలో పంటలు, కూరగాయలు పండుతూ నేడు రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా మారిందన్నారు. షాపూర్ నగర్ రైతు బజార్ అభివృాఎద్ధి కొరకై ఇప్పటికే 2.50 కోట్లతో రెండు భారీ షెడ్లు, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ వంటి సమస్యలకు నిధులు మంజూరయ్యాయని, అతి త్వరలో ఈ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలియజేశారు. రైతుల కోసం, రైతు బాగు కోసం ఇంతలా ఆలోచించి అభివృాఎద్ధి చేసే నాయకుడు సీఎం కేసీఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు మధుమోహన్, సిద్దిక్, ఫెరోజ్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బీజేపీ భారీ బైక్ ర్యాలీ

-బోరబండలో ర్యాలీ ముగింపు సభలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి -దీపక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ గురువారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించింది. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి మద్ధతుగా నిర్వహించిన ఈ ర్యాలీలో వందలాది వాహనాలతో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తలకు కాషాయ పగిడీలు ధరించి, కమలం పువ్వు జెండాలు చేత పట్టుకుని ర్యాలీలో జయ జయ ధ్వానాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. ప్రచార రథంపై అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డితోపాటు పార్టీ నాయకులు కుంబాల గంగరాజు, కిలారి మనోహర్ తదితరులు అభివాదం చేస్తుండగా, పార్టీ శ్రేణులు, అభిమానులు, యువ కార్యకర్తలు రథానికి ముందుగా ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని దారి పొడవునా ప్రజలు ఆసక్తిగా గమనించారు. ర్యాలీ వె ంకటగిరి (హైలం కాలనీ) నుండి ప్రారంభమై, శ్రీకృష్ణానగర్, ఎల్ ఎన్ నగర్, మారుతీనగర్, ఆర్బీఐ క్వార్టర్స్, ఎల్లారెడ్డిగూడ, వెంగళరావునగర్, ఎర్రగడ్డ, కళ్యాణ్‌నగర్ చౌరస్తా మీదుగా బోరబండ పంకా వరకు సాగింది. అనంతరం బోరబండ పంకా వద్ద ఏర్పాటు చేసిన సభలో బీజేపీ ర రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని ఎండగట్టారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, స్వచ్ఛమైన, అవినీతి రహిత బీజేపీ పార్టీకే ఓటు వేయాలని కోరారు. జూబ్లీహిల్స్‌లో అద్భుతమైన అభివృద్ధి జరిగి, ప్రజలు సంతోషంగా జీవించడానికి మచ్చలేని నాయకుడు లంకల దీపక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు దీపక్‌రెడ్డి సమక్షంలో కిషన్‌రెడ్డిని కలిసి తమ మద్ధతును తెలియజేశారు.

# కేసీఆర్ బక్కోడు కాదు బకాసురుడు

- పార్టీ మారిన ద్రోహులను ఓడించండి
- కదం కదం తొక్కి కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కిని గెలిపించండి
- వనస్థలిపురం రోడ్ షోలో రేవంత్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనమ్మిన నాయకులను, నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచి అభివృద్ధి పేరిట అక్రమాస్తులను కాపాడుకోవడానికి పార్టీ మారిన సుధీర్‌రెడ్డిని ఓడించాలని, నీతినిజాయితీ నాయకుడు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మధు యాష్కి గౌడ్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎల్బీనగర్ ప్రజల అండతో పేదల కోసం ప్రశ్నించే గొంతుకనయ్యానని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో సాగిన రేవంత్‌రెడ్డి రోడ్ షో గురువారం రాత్రి వనస్థలిపురంలో సాగింది. ఈ సందర్భంగా వనస్థలిపురం రైతు బజార్ వద్ద పెద్ద ఎ త్తున హాజరైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాలనీల వాసులనుద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తాను బక్కోడిని అంటు బెంబేలెత్తే ముఖ్యమంత్రి కేసీఆర్ బక్కోడు కాదు బకాసురుడు అన్నారు. కేసీఆర్ నియంత పాలనను తరిమికొట్టి పేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యం తేవాలన్న ఆకాంక్షతో కాంగ్రెస్ పార్టీ బడుగుల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీ పథకాలను తెస్తుందన్నారు. రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో పెళ్లి చేసుకున్న ఆడబిడ్డలకు లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం కానుకగా ఇస్తుందన్నారు. ఇళ్లు లేని పేదలు ఇళ్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని రేవంత్‌రెడ్డి వివరించారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మదు యాష్కి గౌడ్ ది ప్రత్యేక పాత్ర ఉంటుందని అందుకోసం మధు యాష్కిని గెలిపించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో ఉన్న మూసీని ప్రక్షాళన చేసి అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మారిన ద్రోహులను అసెంబ్లీ గేటు తాకకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పార్టీ మారిన ద్రోహులను ఓడించండి, ప్రజా సంక్షేమం కోసం నీతి నిజాయితీగా ఉండే బిసిబిడ్డ మధుయాష్కిగౌడ్‌ను గెలిపించుకోవాలని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కి గౌడ్, పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్, మకుటం సదాశివుడు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం రామ్ లీలా మైదానంలో ఘనంగా బీసీ ఆత్మగౌరవ సభ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రామ్ లీలా మైదానంలో బిసి ఆత్మగౌర సభను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ నయా నిజాం కెసిఆర్ నిరంకుశ పాలనకు ఈనెల 30వ తేదీన ముగింపు పలుకుదామన్నారు. కుటుంబ పాలనను అంతమొందించి, సకల జనుల సౌభాగ్య తెలంగాణను సాధిద్దామని అన్నారు. బీఆర్ఎస్ గెలిస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి అవుతాడని, బీజేపీ గెలిస్తే ఒక బీసీ బిడ్డ సీఎం అవుతాడని అన్నారు. బీసీ ముఖ్యమంత్రి కావాలంటే బిజెపికి ఓటేయండి, కెసిఆర్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కావాలంటే బీఆర్ఎస్ కు ఓటేయండి అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీశైలం గౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించండని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆల భాస్కర్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడి డా.ఎస్ మల్లారెడ్డి, ఓబిసి నాయకులు నందనం దివాకర్, పత్తి రఘుపతి, లక్ష్మణ్, భానుచందర్, బావిగడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి

**- మైనార్టీలకు పూర్తి రక్షణ - హామీలు నెరవేర్చా, అభివృద్ధిని చూసి ఓటు వేయండి - బీఆర్ఎస్ హయాంలో అద్భుత ప్రగతి, పని చేసేవారికి పట్టం కట్టండి**

**- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెప్పుకోవడానికి ఏమీ లేవు - ప్రతిపక్షాలను నమ్మి మోసపోవొద్దు - కాంగ్రెస్ కి ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుంది**

**- గుంపులుగా వచ్చే ఇతర పార్టీల నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి - అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలి అంటే బీఆర్ ఎస్కు ఓటు వేయాలి**

**- ఎల్.బి.నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



హయత్ నగర్, మేజర్ న్యూస్: అభివృద్ధి చేశాను, మరోసారి ఆశీర్వదించండి, మరింత అభివృాఎద్ధి చేస్తానని ఎల్.బి.నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎన్నిక ప్రచారంలో భాగంగా గురువారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, బస్తీవాసులు సుధీర్ రెడ్డికి అడుగడుగునా మంగళహారతులు, డప్పులతో స్వాగతం పలికారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు పరిష్కరించామని, ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా దశలవారీగా పరిష్కారం చేస్తామని తెలిపారు. కొత్తగా వచ్చే నాయకుల మాయమాటలు నమ్మకుండా ప్రజాసేవలో పాలు పంచుకునే వారికే ఓటేయాలని హితవు పలికారు. మరోసారి నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే రెట్టింపు అభివృాఎద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మరింత బాధ్యతతో పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకొనివెళ్తా అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృాఎద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. నియోజకవర్గం మీద పట్టు లేని నాయకుల మాటలు నమ్మవద్దని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృాఎద్ధి కోసం సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, ఈశ్వరమ్మ యాదవ్, కుంట్లూర్ వెంకటేశ్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు టంగుటూరి నాగరాజు, జగదీష్ యాదవ్, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, జగదీష్ గౌడ్, విజయ్ భాస్కర్ రెడ్డి, రాంకోటి, ఆనంద్ యాదవ్, చంద్రారెడ్డి, నరహరిశెట్టి, పారంద నర్సింహా, బాలరాజు, రామాచారి, అనిల్, వీరన్నగుట్ట, శిర్డీ సాయినగర్ కాలనీ అధ్యక్షుడు నర్సింహా యాదవ్, నాయకులు కెకెఎల్ గౌడ్, ఎల్లస్వామి, వెంకట్రావ్, మధు, సత్తయ్య, సుమంత్, డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, యువ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, వివిధ విభాగాల కమిటీ సభ్యులు, పలు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించండి

## వేతన సవరణ సంఘం తెలంగాణ చైర్మన్ శివశంకర్‌కు

## తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ విన్నపం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తదుపరి రెండవ వేతన సవరణ సంఘానికి ఎన్. శివశంకర్ ఐ.ఎ.ఎస్ నియమితులు కావడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ఉన్న 2 లక్షల 86 వేల మంది ప్రభుత్వ పెన్షనర్ల తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం బుధవారం పెన్షనర్స్ జె.ఎ.సిప్రతినిధులు వేతన సవరణ సంఘం చైర్మన్ ఎన్. శివశంకర్ ఐ.ఎ.ఎస్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. వేతన సవరణ సంఘం చైర్మన్‌గా తాము పేర్కొంటున్న న్యాయమైన సమస్యలపై సానుకూలంగా దృష్టిసారించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే నిమిత్తం ప్రభుత్వానికి తగు సిఫారసు చేస్తారని ఈ సందర్భంగా జెఎసి ప్రతినిధులు ఆయనను కోరారు. పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం 3 కరువు ఉపశమన భత్యంలు బకాయి పడ్డదని, ఆ మూడు డిఆర్ వాయిదాలు విడుదల చేసిన తర్వాతనే మా మూల పెన్షన్‌పై ఫిట్‌మెంట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా వారు వినతి పత్రంలో విన్నవించారు. ఉద్యోగులకు, పెన్షనర్లకు మన ప్రభుత్వం ప్రస్తుతం ఐఆర్ కేవలం 5 శాతం ఇచ్చి యున్నదని, రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా 5 శాతం ఇవ్వడం ఉద్యోగుల, పెన్షనర్లను నిరుత్సాహపరించిందని, దానిని 10 వాతం అదనంగా పెంచి ఐ.ఆర్‌ను 15 శాతం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని కోరారు. మూడు డిఆర్‌లు ఇచ్చిన తదుపరి ఖారారు అయిన మూల పెన్షన్‌పై 36 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని, అపుపడుగాని పెరిగిన జీవన వ్యయానికి సరితూగలేమని విన్నవించారు. గత కొన్ని సంవత్సరాల నుండి తమ డిఎ, డిఆర్ వాయిదాలు చాలా ఆలస్యంగా విడుదల అవుతున్నాయని, ఈ పద్ధతిని నివారించి కేంద్ర ప్రభుత్వం డి.ఎ ప్రకటించిన వెంటనే రాష్ట్రంలో కూడా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు డి.ఎ, డి.ఆర్‌లు అమలు అయ్యేటట్లు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెన్షనర్లు అనారోగ్యం పాలై చికిత్స కోసం ఎంత ఖర్చయినా ప్రభుత్వం వైపు నుండి ఇచ్చే రీ – యంబర్స్‌మెంట్ కేవలం రూ. 2 లక్షలు మాత్రమే, ఇటీవలి కాలంలో రూ. లక్ష వరకు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని,



రియంబర్స్‌మెంట్‌ను కనీసం 5 లక్షల వరకు పెంచాలని వారు చైర్మన్‌కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు, వైద్య ఖర్చుల రియంబర్స్‌మెంట్ నిమిత్తం ప్రభుత్వానికి సమర్పించిన మెడికల్ బిల్లుల మంజూరులో విపరీతమైన జాప్యం జరుగుతుందని, ఎన్నో నెలలు సాగదీసి చివరికి కొన్ని వేల రూపాయలతో సరిపెడుతున్నారని, ఈ జాప్యాన్ని నివారించి మెడికల్ బిల్లులను సమర్పించిన ఒక నెల రోజులలో ఈ బిల్లులను మంజూరు చేసేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని పెన్షనర్స్ జెఎసి విజ్ఞప్తి చేసింది. ఉద్యోగులకు ప్రతి రెండు సంవత్సరాలకొకసారి ఎల్.టి.సి సౌకర్యాన్ని కల్పిస్తున్నారని, అదే తరహాలో పెన్షన్ దారులకు కూడా వారి వారి ఆసక్తులను బట్టి పుణ్య క్షేత్రాల సందర్శన లేదా దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను వీక్షించేందుకు ప్రయాణ ఖర్చుల క్రింత కొంత మొత్తాన్ని ప్రతి యేటా కెటాయించాలని వారు వేతన సవరణ సంఘం చైర్మన్‌కు ఇచ్చిన వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. పెన్షనర్ల న్యాయమైన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలన జరిపి వాటి పరిష్కారానికి తగు సూచనలు ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో జె.ఎ.సి చైర్మన్ కె. లక్ష్మయ్య, సెక్రటరీ జనరల్ టి. సుభాకర్‌రావు, ఫైనాన్స్ సెక్రటరీ బి.ఎన్.వి.వి క్రిష్ణప్రసాద్‌తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల ఆదరాభిమానాలతో షాద్‌నగర్‌లో వీర్లపల్లి ఘన విజయం తథ్యం

కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): షాద్‌నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పరితపిస్తూ ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు అన్నివర్గాల అండదండలు చేకూరి 15వేల ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించడం తథ్యమని కొత్తూర్ మండల ం పెంజర్ల కాంగ్రెస్ సీనియర్ నేత మామిడి సిద్ధార్థరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలంతా కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలతో పాటు ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఏ గ్రామానికి వెళ్ళినా కాంగ్రెస్‌కు బ్రహ మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పెంజర్ల గ్రామంలో గురువారం పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొని హస్తం గుర్తుకు ఓటువేసి వీర్లపల్లి శంకర్‌ను గెలిపించాలని సిద్ధార్థరెడ్డి కోరారు.

## నరేంద్రమోడీ అందించే అన్ని సంక్షేమ పథకాలను ప్రజలందరికి అందేలా చేస్తాం : కూన శ్రీనివాస్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : బీసీ బంధు, దళిత బంధు పథకాలు ప్రజలను మభ్యపెట్టడానికే అని, అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులకే సంక్షేమ పథకాలు అందాయి కానీ సామాన్య ప్రజలకు అందలేదని, నరేంద్రమోడీ అందించే అన్ని సంక్షేమ పథకాలను ప్రజలందరికి అందేలా చూస్తానని కూన శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు. గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ నుండి పలువురు మహిళలు, నాయకులు బిజెపిలో చేరగా, వారికి బిజెపి నేత కూన శ్రీనివాస్ గౌడ్, బుచ్చిరెడ్డిలు కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కుత్బుల్లాపూర్ అభివృాఎద్ధి కూన శ్రీశైలం గౌడ్ తోనే సాధ్యమని భావించి బిజెపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో రూప, మహేష్, సాయిచరణ్, వినోద్, రాహుల్, బబ్లు తో పాటు సుమారు 100 మంది బీజేపీలో చేరారు.

## ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్. నాంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆసిఫ్‌నగర్ డివిజన్‌లోని కుమ్మర్‌వాడి,గండి మైసమ్మ దేవాలయం,చంద్రా వైన్స్,విజయనగర్ ప్రాంతాల్లో ఏన్నికల ప్రచారం నిర్వహించి పాదయాత్రచేసి,ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి వచ్చే ఏన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి, తనను గెలిపించాలని ఆయన ఓటర్లనుకల్సి అభ్యర్థించారు.

## ఇంటెగ్రా ఎసెన్షియా సర్వేశ్వర్ ఫుడ్స్ నుండి 150 మిలియన్ల విలువైన అడ్వాన్స్ ఆర్డర్లను సొంతం చేసుకున్న హిమాలయన్ బయో ఆర్గానిక్ ఫుడ్స్ లిమిటెడ్

Integra
Essentia Limited

సోమాజిగూడా/మేజర్ న్యూస్: లైఫ్ ఎస్సెన్షియల్స్ వ్యాపారంలో నిమగ్నమై ఉన్న ప్రముఖ ప్లేయర్ ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్, భారతదేశం యొక్క ప్రీమియర్ బిజినెస్ హౌస్ సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ నుండి రూ. 150+ మిలియన్ల అడ్వాన్స్ ఆర్డర్లను తన అగ్రో వ్యాపారం పొందిందని దాని మెటీరియల్ అనుబంధ సంస్థ హిమాలయన్ బయో ఆర్గానిక్ ఫుడ్స్ లిమిటెడ్ (సర్వేశ్వర్ గ్రూప్) ప్రకటన విడుదల చేసింది.కంపెనీ చాలా మంది వినియోగదారులతో దీర్ఘకాలిక అవగాహనను పెంపొందించుకుందని సంస్థ వెల్లడించింది .వ్యవసాయ–ఆధారిత ఉత్పత్తుల కోసం వ్యాపార కార్యకలాపాలను పెంచడానికి, కంపెనీ భారతదేశంలోని అనేక ప్రతిష్టాత్మక వ్యాపార సంస్థలతో మరియు విదేశీ మార్కెట్లతో కూడా ఇదే విధమైన దీర్ఘకాలిక అనుబంధంపై పని చేస్తోంది. స్థిరమైన స్థిరమైన వ్యాపార వ్యూహంగా, ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ నిత్యం పెరుగుతున్న జీవన అవసరాల డిమాండ్ మరియు అనేక రకాల జీవిత అవసరాలు మరియు జీవనశైలి ఉత్పత్తులలో పొందుపరిచిన వ్యాపార సామర్థ్యాన్ని పొందేందుకు సినర్జెటిక్ సమ్మేళనాలను లక్ష్యంగా చేసుకుంటోంది, ఆధునిక వ్యాపార విధానం ఆధారంగా సోర్సింగ్, బల్క్ మరియు స్పెషాలిటీ మెటీరియల్స్ మరియు సేవల విస్తృాఎత శ్రేణిని ఉత్పత్తి చేయడం మరియు మార్కెటింగ్ చేయడం వంటి కార్యకలాపాలు నిర్వహిస్తోంది అన్నారు. ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ అనేది సమర్థవంతమైన ప్రాథమిక జీవన సామాగ్రి మరియు సేవలను రూపొందించడంలో మరియు అందించడంలో గణనీయమైన పాత్రను కలిగి ఉందని మరోవైపు ఆగ్రో, ఆరోగ్యం పోషకాహారం, దుస్తులు, ఔత్సాహిక జీవన ప్రమాణాలు, సంపన్నమైన జీవనశైలిని మెరుగుపరచడం, శక్తి మౌలిక సదుపాయాల కల్పనలో ముందుకు సాగుతోంది అని సంస్థ వెల్లడించింది.

# రాజకీయ పార్టీల నేతల్లో మరో సునామీని సృష్టిస్తున్న కొల్లాపూర్ నిరుద్యోగ యువతి బర్రెలక్క కర్నె శిరీష

- కొల్లాపూర్‌లో బర్రెలక్కకు అండదండలు అందించి బ్రహ్మరథం పట్టిన సోషల్ మీడియా
- బర్రెలక్క ఎన్నికల ప్రచారానికి నగరం నుంచి కొల్లాపూర్‌కు భారీగా తరలివెళ్ళిన ఆత్మీయులు
- బర్రెలక్కకు అండగా నిలుస్తున్న నిరుద్యోగులు-మేధావులు-సంఘ సేవకులు-కుల,విద్యార్థి సంఘాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత నాలుగు దశాబ్దాలుగా ఎన్నికల్లో పోటీ చేయాలంటే డబ్బు లేకుండా పోటీ చేసే పరిస్థితి లేదు. తప్పని సరిగ్గా ఎన్నికల్లో పోటీ చేయాలంటే డబ్బు ఖర్చు చేయవల్సిందే. ప్రధాన పార్టీలనుంచి ఎన్నికల్లో పోటీ చేయాలన్న చేతిలో అంతో ఇంతో డబ్బులు పెట్టుకోవల్సిందే. ఒకవేళ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయాలంటే ఎంతో మేరకు డబ్బులు చేతిలో పెట్టుకోవాలో ఊహించుకోవచ్చు. అయితే .... ఆమె ఓ సామాన్య నిరుపేద కుటుంబానికి చెందిన దళిత నిరుద్యోగ యువతి. చేతిలో డబ్బులు లేకపోయినా ఎంతో ధైర్యం చేసి,అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా బర్రెలక్కా అలియాస్ కర్నె శిరీషా నామినేషన్ వేసింది. ఒక్కసారిగా కథ అడ్డం తిరగడంతో ఒక్కసారిగా వివిధ పార్టీల నేతల్లో రైళ్లు పరుగులు తీశాయి. ఇంకేముంది నామినేషన్‌ను ఉపసంహరించుకుంటావా.... లేదా..... లేకపోతే నీ అంతు చూస్తాం....నిన్ను ఖతం చేస్తాం అంటూ బెదిరింపులు మొదలు అయ్యాయి. ఆ నేతల,వారి అనుచరుల బెదిరింపులకు ఏమాత్రం బెదరకుండ బర్రెలక్కా గుండె ధైర్యంతో తన పట్టును విడవకుండా, నామినేషన్‌ను ఉపసంహరించుకోలేదు. దీంతో ఒక్కసారిగా స్థానికంగానున్న పార్టీల నేతలు ఆమె ఇంటిపై దాడులకు దిగడం, ఫోన్‌లో ఆమెను బెదిరించడం,ఆమెను ఎన్నికల ప్రచారం నిర్వహించకుండా అడ్డుకోవడంవంటి చర్యలకు పాల్పడ్డారు. దీంతో దిక్కుతోచక ఆమె కొల్లాపూర్ నియోజకవర్గంలో తనను వివిధ పార్టీల నేతలు బెదిరిస్తున్న వైన ం గురించి, సోషల్ మీడియాలో తన గోడును వెళ్ళదీసుకుని,బోరున విలపించింది. ఇంకే ముంది ఒక్కసారిగా ఉప్పెనలా "సోషల్ మీడియా" స్పందించి, హుటాహుటీన కొల్లాపూర్‌కు బయలుదేరి,ఆమెనుకల్సి ఆమెకు పూర్తి మద్ధతును ప్రకటించాయి. అంతేగాక, ఎన్నికల ప్రచారానికి అనుమతి ఇవ్వలేని ఎన్నికల రిటర్నింగ్ అధికారి,పోలీసులవద్దకువెళ్ళి వారిని బలంగా ప్రశ్నించడంతో ఏట్టకేలకు ఎన్నికల ప్రచారానికి కొంత గడువు ఉన్న సమయంలో దిక్కులేని పరిస్థితుల్లో ఆమెకు ఎన్నికల ప్రచారం నిర్వహించుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇక అక్కడినుంచి ప్రారంభం అయింది బర్రెలక్కా వానర సైన్యం.ఒక్కసారిగా బర్రెలక్కా సైన్యం కొల్లాపూర్ కాదుకదా....యావత్తు తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాలనుంచేగాక,దేశంలోని పలు రాష్ట్రాలనుంచికూడ ఎంతోమంది మానవతావాదులు ఉప్పెనలా బయలుదేరి కొల్లాపూర్‌కు తరలివచ్చి,ఆమె వెంట ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. అంతేందుకు బర్రెలక్కాకు మద్ధతుగా నిలిచేందుకు ఏకంగా అంతర్జాతీయ న్యాయవాదులు, సుప్రీంకోర్టు,హైకోర్టు న్యాయవాదులు,మాజీ మంత్రి,మాజీ ఐ.ఏ.ఎస్.,ఐ.పి.ఎస్.లు,అడ్వకేట్ల సంఘం ప్రతినిధులు,ఉస్మానియా విద్యార్థి జే.ఏ.సి.,ఇతర యూనివర్సిటీల విద్యార్థిలోకం,నిరుద్యోగులు, యువతి,యువకులు ,మహిళాలోకంకూడ బర్రెలక్కాకు పూర్తి మద్దతుగా నిలిచి,ఆమెకు అండగా నిలుస్తున్నారు. ప్రస్తుతం కొల్లాపూర్ నియోజకవర్గంలోని గ్రామాలన్ని విజిల్ గుర్తుతో దద్దరిల్లిపోయింది. ఎన్నికల పోరాటంను యావత్తు దేశ ప్రజలు ఎంతో ఆసక్తితో గమనిస్తున్నారు. ఓ సామాన్య నిరుపేద చదువుకున్న నిరుద్యోగ యువతి రాజకీయంలో ఎంతో కరుడుగట్టిన వారితో ఢీకొనడం అంతా ఆశామాషీకాదు సుమా. అందులో కొల్లాపూర్ నియోజకవర్గం రెడ్డిలకు,వెలమలకు కంచుకోటలాంటి పటిష్టమైన కోటలో దళిత వర్గానికి చెందిన సామాన్య యువతి ఎన్నికల్లో వారితో హోరాహోరిగా పోరాటం చేసేందుకు నడుంబిగించడంపట్ల ,ప్రస్తుతం దేశ వ్యాప్తంగా కొల్లాపూర్ నియోజకవర్గం పేరు హాట్ టాపిక్‌గా మారింది. బర్రెలక్కాకు అండగానిలిచి, సహయ సహకారాలు అందిస్తున్న వారిలో కులంలేదు,మతం లేదు,కేవలం మానవత్వమే ఆమెకు పూర్తిగా అండగా నిలిచి,తమవంతు సహకారం అందిస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి కావల్సిన వాహనాలనుకూడ ఆత్మీయులే సొంతంగా సమకూర్చడమేగాక, చిల్లర ఖర్చులకుగాను కొంతమేరకు నగదు డబ్బునుసైతం అందజేసి,ఆమెకు పూర్తిగా అండగా నిలుస్తున్నారు. ప్రస్తుతం బర్రెలక్కా చేస్తున్న పోరాటానికి స్పందించి, ఎంతో మంది ఫోన్ పే,గూగుల్ పే ద్వారా డబ్బులను పంపి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు.

**ఓటు విలువకు ప్రాణం పోస్తున్న ఘనత బర్రెలక్కాకు దక్కుతుంది.....** భారతదేశంలాంటి ప్రజాస్వామ్యదేశంలో గత నాలుగు దశాబ్దాలుగా ఓటు విలువను ఎన్నికల్లో పోటీచేసే వివిధ పార్టీల నేతలు,అభ్యర్థులు డబ్బులకు,మద్యంకు పరోక్షంగా తాకట్టు పెట్టేవారు. అవసరంవస్తే ఓటుకు ఏకంగా ఐదువేల రూపాయలవరకు ఓటర్లకు డబ్బులు ఇచ్చి, ఎన్నికల్లో గెలిచేవారు. అయితే ఇప్పుడు కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న బర్రెలక్కా అలియాస్ కర్నె శిరీషాకు,ఏమాత్రం నయా పైసా లేకుండా నీతిగా,నిజాయితీగా నిత్యం ఓటర్లవద్దకువెళ్ళి,తమ విలువైన ఓటును డబ్బుకు,మద్యంకు తాకట్టు పెట్టకుండా తనలాంటి నీతి,నిజాయితీగల అభ్యర్థి గుర్తు అయిన "విజిల్ "గుర్తుకు ఓటువేసి గెలిపిస్తే, నియోజకవర్గంలోనున్న మీ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానని, ఏమాత్రం తాను సమస్యలను పరిష్కరించకపోతే,తనను నడిరోడ్డుమీద నిలదీయమని ఆమె ఓటర్లనుకల్సి అభ్యర్థిస్తున్నారు.

**ఓటర్లలో చైతన్యంను తీసుకువస్తున్న బర్రెలక్కా కర్నె శిరీషా.....** గత మూడు దశాబ్దాలుగా ప్రధాన పార్టీలు ఎన్నికల సమయంలో ఓటర్లకు డబ్బులు,మద్యంను అందజేసి,ఓట్లు వేయించుకుని అక్రమ మార్గంలో ఎన్నికల్లో గెలుపొంది ఏకంగా ఐదేళ్ళవరకు నియోజకవర్గంవైపు చూడకుండా, కేవలం నామ్‌కేవాస్తేగా నియోజకవర్గంలో నాసిరకం అభివృద్ధి పనులు చేపట్టి, ప్రజా ధనాన్ని కొల్లగొడుతూ కేవలం ఐదేళ్ళ కాలంలోనే ఏకంగా 500 కోట్లకు పడగ ఏత్తుతున్నారు. 1978లోమాత్రం ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు కేవలం ఎన్నికల్లో డబ్బు సంచులను నియోజకవర్గంకు రాత్రిపూట తీసుకువచ్చి,ఓటర్లకు డబ్బులు పంచి ఎన్నికల్లో నెగ్గేవారు. గెలిచిన తర్వాత వారు నియోజకవర్గంవైపు మళ్ళి చూసేవారుకారు. ఉడుతా భక్తిగా అపుడప్పుడు అభివృద్ధి పనుల పేరిట పర్యటించి ఆతర్వాత కనిపించకుండాపోయేవారు. నేడు రాష్ట్ర మంత్రులుగా పనిచేసిన వారి అక్రమ ఆస్తుల గురించి తెలుసుకుంటే,షాక్‌కు గురికావల్సిందే. ఏమ్మెల్యేస్థాయివారే ఐదేళ్ళలో వందల కోట్లకు పడగెత్తుతుంటే,ఒక రాష్ట్ర మంత్రిగా పనిచేసిన వారి ఆస్తులు ఏమేరకు ఉంటుందో ఊహించుకోవచ్చు. ప్రతి పనిలో కమీషన్‌తోపాటు కబ్జాలద్వారానే అధికంగా వీరికి డబ్బులు లభిస్తుంటాయి. నగర శివారు ప్రాంతాల్లో భూముల విలువ ఏకరాకు కోట్ల విలువ పలకడంతో ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన వారు ఐదేళ్ళలో వారి ఆదాయం వందలనుంచి వెయ్యి కోట్లకు చేరుకుంటున్నాయని సిటిజన్లు చెబుతున్నారు. ఐదేళ్ళకు ఒకసారి ఎన్నికల సమయంలో కొన్ని కోట్ల డబ్బులను ఖర్చు చేయాలి లేదా, నియోజకవర్గం ప్రజలకు ప్రధాన పండుగల్లో,ఇతర సందర్భాల్లో కొంత మేరకు విరాళాలు,దానాలుచేస్తేచాలు, స్థానిక ప్రజల్లో గొప్ప సంఘ సేవకుడిగా ఎంతో పేరు పొందడమేగాక, ఎన్నికల సమయంలో వారికి అదనంగా మరింత డబ్బులు ఇస్తే తప్పకుండ వారి ఓటు తమకే వస్తోందనే ధీమాతో,కొన్ని ప్రధాన పార్టీల అభ్యర్థులు ఆ దిశగా తమ రాజకీయ భవిష్యత్తును ఆ దిశగా మార్చుకుంటున్నారు. ప్రస్తుతం నగరం, శివారు ప్రాంతాల్లో భూములకు వీపరీతమైన డిమాండ్ ఉన్న నియోజకవర్గాలనుంచి ఎన్నికల్లో పోటీచేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు విచ్చలవిడిగా నీళ్ళలాగా డబ్బులను ఖర్చుచేసి,ఓటర్లకు తాయిలాలు ఇచ్చి ఓట్లను దండుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ప్రస్తుతం పరిస్థితి ఏలా ఉందంటే....కొల్లాపూర్‌నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేస్తున్న బర్రెలక్కా కర్నె శిరీషామాత్రం ఓటర్లకు ఏమాత్రం డబ్బులుగాని,మద్యం బాటిల్లుగాని ఇవ్వకుండా,నీతి,నిజాయితీగా ఓటర్లనుకల్సి ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థిస్తుంది. అందుకు ఓటర్లుసైతం ఆమెకు బ్రహ్మరథంపట్టి,తాముకూడ న్యాయంవైపు ఉంటామని తమ ఓటును ఇకనుంచి అమ్ముకోమని,నిరంతరం ప్రజలమధ్యే ఉంటూ,ప్రజలకోసం నిజాయితీగా సేవలు అందించే వారికే తమ విలువైన ఓటును వేస్తామని అభయమిస్తున్నారు. హమ్మయ్యా..... ఏట్టకేలకు గత కొన్ని దశాబ్దాలుగా ఓటును డబ్బుకు,మద్యంకు,తాయిలాలకు తాకట్టు పెడుతున్న ఓటుకు కొల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు కళ్లు తెరిచి,ఇదే నియోజకవర్గంనుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేస్తున్న నిరుద్యోగ యువతి బర్రెలక్కా అలియాస్ కర్నె శిరీషాకు నీతి,నిజాయితీగా తమ విలువైన ఓటును విజిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించేందుకు ఓటర్లుసైతం నడుంబిగించడం ఎంతో అభినందనీయం. కొల్లాపూర్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు విలువకు పెద్దపీటంవేసి,నీతి,నిజాయితీకి మారుపేరుగా నిలిచి,ఓటర్లలో ఎంతో ఆప్యాయతను,ప్రేమాభిమానాన్ని సంపాదించుకున్న నిరుద్యోగ యువతి బర్రెలక్కా అలియాస్ కర్నె శిరీషాకు కొల్లాపూర్ నియోజకవర్గం ఓటర్లు ఎన్నికల్లో ఆమెకు తమ విలువైన ఓటునువేసి గెలిపించి, కొల్లాపూర్ నియోజకవర్గం పేరు,ప్రతిష్టలను నిలబెడతారా....లేకపోతే ప్రధాన పార్టీల అభ్యర్థులు అందజేసే డబ్బుకు,మద్యంకు,ఇతర తాయిలాలకు ఆశపడి తమ విలువైన ఓటును తాకట్టుపెట్టి,కొల్లాపూర్ నియోజకవర్గం పేరు,ప్రతిష్టను అప్రతిష్టపాలు చేస్తారా !అనేది ఎన్నికల ఫలితాల తర్వాత ఓటుకు ఎంతమేరకు విలువ ఉందో వాస్తవాలు తేలిపోతుంది.

# ఎల్బీనగర్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

- ఎల్బీనగర్ పబ్లిక్ టాక్ బిజెపి మ్యానిఫెస్టో
- హామీలను నెరవేర్చని వారికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదు
- మేము వస్తే కబ్జాల బారి నుంచి ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ
- సమస్యల పరిష్కారంలో అడుగు అడుగున బిజెపి కార్పోరేటర్లను అడ్డుకున్న అధికార పార్టీ ఎమ్మెల్యే
- ఎల్బీనగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆశ్రీత పక్షపాతం, బంధుప్రీతి లేకుండా అర్హులైన అందరికీ చేరువయ్యేలా చేయడమే బీజేపీ లక్ష్యమని ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలు మాయ హామీల కరపత్రాలన్నారు. క్షేత్ర స్థాయిలోని ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేది ఒక్క బీజేపీ మ్యానిఫెస్టో మాత్రమే అన్నారు. బీజేపీ రాష్ట్ర స్థాయి మ్యానిఫెస్టోలో జీహెచ్ఎంసీ పరిధిలో వరద, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి చోటు దక్కడమంటే, వరద, డ్రైనేజి సమస్యలతో సతమతమువుతున్న ఎల్బీనగర్ పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర మ్యానిఫెస్టోలోని హామీలను నెరవేర్చడంతో పాటు నియోజకవర్గ స్థాయి, డివిజన్ స్థాయి సమస్యలకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఎల్బీనగర్ పబ్లిక్ మ్యానిఫెస్టోను విడుదల చేశామన్నారు. ఈ మ్యానిఫెస్టోను కూడా క్షేత్ర స్థాయిలో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రూపొందించామన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్ర మ్యానిఫెస్టోలోని హామీలతో పాటు ఎల్బీనగర్ పబ్లిక్ మ్యానిఫెస్టోలోని హామీలను కూడా కార్పొరేటర్ల సహకారంతో నెరవేరుస్తానని సామ రంగారెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఏవేవో హామీలు ఇచ్చి వాటిని పరిష్కరిస్తున్నట్టుగా తప్పుడు ప్రచారం చేసుకుని, కోర్టు కేసుల వల్ల సమస్య పరిష్కారం కాలేదని, జీవోలో తప్పులు దొర్లడం వల్ల తాము ఇచ్చిన హామీని ప్రస్తుతం నెరవేర్చలేక పోయామని, మరోసారి అవకాశం ఇస్తే వాటిని నెరవేరుస్తామని ఓట్ల కోసం వచ్చే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ డివిజన్లలో ఉన్న సమస్యలను ఈ మ్యానిఫెస్టోలో చేర్చడం జరిగిందని, బీజేపీ కార్పొరేటర్ల సహకారంతో, బీజేపీ కార్పొరేటర్లు లేని డివిజన్లలో బీజేపీ శ్రేణుల సహకారంతో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. బీజేపీ కార్పొరేటర్లు తమ తమ డివిజన్లలో సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నప్పటికీ, ఎమ్మెల్యే సుధీర్రెడ్డి తన రాజకీయ ప్రయోజనాల కొరకు వాటిని అడ్డుకుంటూ తన ఇమేజ్ను పెంచుకోవడానికి ఎలాంటి కుటిల యత్నాలు చేశాడో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులు ప్రజాసేవ చేయడానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తారని, జీహెచ్ఎంసీ ఎన్నికల మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపిస్తే, కార్పొరేటర్లతో కలసి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించి, అభివృఎద్ధికి కృఎషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే నిధుల్లో అధిక భాగం కనీస మౌలిక వసతులు లేని శివారులోని నూతన కాలనీతో పాత కాలనీల్లో ఎప్పటి నుంచో అపరిష్కృఎతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కేటాయిస్తానన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా అందరికీ సమన్యాయం జరిగేలా చూస్తానన్నారు. ప్రజాతీర్పును అపహాస్యం చేస్తూ, గెలిచిన తర్వాత పార్టీ మారిన ఎమ్మెల్యే వల్ల జరిగిన జీవన విధ్వంసం మిగిల్చిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చంద్రా గార్డెన్ నుంచి సాగర్ రింగు రోడ్డు వరకు, సాగర్ రింగు రోడ్డు నుంచి నాగోల్ వరకు యూజీడీ, స్ట్రామ్ వాటర్ ప్రధాన పైప్లైన్లను రోడ్లు ధ్వంసం కాకుండా టన్నెల్ ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పైప్లైన్ వల్ల హయత్నగర్, నాగోల్, మన్సూరాబాద్, బీయన్రెడ్డినగర్, కొత్తపేట డివిజన్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా హయతనగర్ ఆర్టీసీ బస్టాండ్ వెనక గల ఖాళీ స్థలంలో ఆడిటోరియం ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జాకు గురికాకుండా పరిరక్షించి, సుందరీకరణకు చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ స్థలాలు, పార్కు స్థలాలను పరిరక్షించి ప్రజా అవసరాల కోసం వినియోగిస్తామన్నారు. సర్వే నెం.58 ఫత్తులగూడలోని నిరుపేదలందరికీ ఇంటి స్థలం పట్టాలు ఇప్పిస్తామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తీర్చడం కొరకు స్మ్మ చౌరస్తా నుంచి కామినేని చౌరస్తా వరకు యుద్ధ ప్రాతిపదికన 100 ఫీట్ల రోడ్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టి, రోడ్డు విస్తరణలో భూమి పోయిన వారికి తగిన న్యాయం చేస్తామన్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన వీరన్నగుట్ట శివాలయాన్ని నియోజకవర్గంలోని ప్రజలు అందరూ దర్శించే విధంగా ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతామన్నారు. హయత్ నగర్-ఇంజాపూర్ రోడ్డు మరియు హయత్నగర్-సాహెబ్నగర్-బీయన్రెడ్డినగర్ రోడ్డు విస్తరణ పనులు చేపడతామన్నారు. లోపభూయిష్ట జీవోలతో మభ్యపెడుతున్న వారికి భిన్నంగా రిజిస్ట్రేషన్ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. వరద ముంపు కాలనీల సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. నూతనంగా వెలసిన కాలనీల్లోలో వోల్టేజి సమస్య పరిష్కారం కొరకు పెరిగిన జనాభాకు అనుగుణంగా సబ్ స్టేషన్ల ఏర్పాటు కొరకు చర్యలు చేపడతామన్నారు. శాంతి భద్రతల సమస్య పరిష్కారం కొరకు, అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేయడం కొరకు అన్ని డివిజన్లలోని కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. వృఎద్ధుల సంక్షేమం, రీక్రియేషన్ కొరకు అన్ని డివిజన్లలో సీనియర్ సిటిజన్ల భవన నిర్మాణాలు చేపడతామన్నారు. నియోజకవర్గంలోని అన్ని హాస్పిటళ్లలో సౌకర్యాలు కల్పించి, అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కొరకు జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజిలను అప్గ్రేడ్ చేస్తామన్నారు. ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో శుద్ధమైన మంచినీటిని అందించడం కొరకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు.